VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704893

సంపుటి 26 సంచిక 191 | విజయవాడ 6—11—76 శనివారం | 4 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పంపబడును

దారి మళ్ళించబడిన పోలెండ్ విమానం

వియన్నాలో మళ్ళించిన వ్యక్తి లొంగుబాటు

వియన్నా, నవంబర్ 5

కోపెన్‌హెగెన్ నుండి వార్సోవెళ్తుండగా మార్గమధ్యంలో దారిమళ్ళించబడినపోలిష్‌ఎయిర్‌లైన్స్ విమానం నిన్నసాయంత్రం (భారత కాలమానంప్రకారం) 6_10 గంటలకు వియన్నాలోని విమానాశ్రయంలో దిగిందనివిమానాశ్రయం అధికారులు వెల్లడించారు.

కోస్తాంధ్ర ప్రాంతంలో తుపాన్ బీభత్సం

విజయవాడలో పౌరజీవితానికంతరాయం: రైలు, రోడ్ రవాణా విచ్ఛిన్నం: విశాఖలో భారీవర్షం టెలిఫోన్ సంబంధాలు తెగతెంపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 5

వర్షపుండ గాలులు, భారీవర్షాల కారణంగా అంధ్రా కోస్తా తీరంలో రైలు, రోడ్డు రవాణా, టెలిఫోన్ సంబంధాలు, విద్యుత్ సరఫరాలు గత రాత్రి నుండి నేటి ఉదయం వరిగంటలవరకు స్తంభించిపోయాయి.

విజయవాడలో నిన్న సాయంత్రం జల్లులతో ప్రారంభమై రాత్రి వరిగంటలకు ఉధృతరూపందాల్చింది. రాత్రి 11 గంటల నుండిప్రళయగాలులు వీయటం ప్రారంభమయింది. తెల్లవారుజాము వరకు వీచిన యీ గాలులతో వాతావరణంభీభత్సరూపం దాల్చింది. ఉదయం 7 గంటల వరకు భారీ వర్షం కురిసింది.

97 మిల్లీమీటర్ల వర్షం

పట్టణంలో గత రాత్రి 97 మిల్లీమీటర్ల వర్షంకురిసింది. కొన్ని ఎల్లపు ప్రాంతాలు జలమయ మయ్యాయి. అండర్ బ్రిడ్జి వద్ద నీరు వాగులా తయారయింది.

నేలకూలిన వ్రమానులు

గతరాత్రి పసుగాలులకు పెద్ద పెద్ద మానులు నేల కూలాయి. బందరురోడ్డులో పటమటలంకరోడ్డువద్ద, బిషప్ అజాయ్య స్కూలువద్ద, కంట్రోలురూమువద్ద,మారుతి నగర్‌వద్ద పెద్దపెద్ద చెట్లు నేలకూలాయి. వర్షధాన గా రెండవటవుల్‌లో యిళ్ళలో పెద్ద పెద్ద చెట్లు, అరటిచెట్లు పడిపోయాయి.

ఆర్. టి. సి. బస్సు డిపోలో ఒక షెడ్‌లో కొంతభాగం కూలి పోలుంది. గొల్లపూడివద్ద ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీపైగల జంక్ షీట్లు గాలికి విసరివేయబడ్డాయి.

యువకుని దుర్మరణం

పామర్రు సబ్‌డివిజన్‌లో గతరాత్రి 20 సంవత్సరాల యువకుడు మరణం పాలయ్యాడు. రాత్రి గం.9_30 ప్రాంతంలో వీచిన్న పడిపోవున్న విద్యుద్దీగ అటు గా వెళ్తున్న అతనికి తగలటంతో మరణించాడు.

కూలిన పాకలు

పట్టణంలో పేదప్రజానీకం నివసించే ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో పాకలు కూలి పోయాయి. కొన్ని యిళ్ళకప్పులు ఎగిరి పోయాయి. పెక్కు యిళ్ళ వ్రహారీగోడలు పడిపోయాయి.

ఎక్కడచూచినా మూలిన చెట్లు, ఎస్కరీ పైప్‌లైట్‌పోల్డులు, విద్యుత్, టెలిఫోన్ స్తంభాల మండే వ్రేలాడుతున్న తీగలతో పట్టణంలో నేటి ఉదయం తుపాన్ తర్వాత వ్రశాంత వాతావరణం కన్పించింది.

స్తంభించిన బస్, రైలు రాక పోకలు

గత రాత్రి గం. 10_30 నుండి నేటి ఉదయం 8 గంటల వరకు ఆర్. టి. సి. బస్సుల రాక పోకలు పెక్కుచోట్లపై పెద్ద చెట్లు కడిపోయి స్తంభించిపోయాయి. గత రాత్రి విజయవాడ నుండి హైద్రాబాద్‌కు బయలుదేరిన ఆర్. టి. సి. బస్సులు ఇబ్రహీంపట్నం ప్రాంతంనుండి వెనక్కు తిరిగి వచ్చాయి.హైద్రాబాద్‌నుండివచ్చిన బస్సులు ఇబ్రహీంపట్నం ప్రాంతంలో అగి పోయాయి. శ్రీకాకుళం, అమలాపురం, మచిలీపట్నం తదితర ఎక్స్‌ప్రెస్‌లు నేటి ఉదయం 8 గంటల తర్వాత విజయవాడ బస్‌స్టాండ్‌కు చేరుకున్నాయి. వ్రయాణీకులు బస్సులలో రోడ్లపైనే ఉదయం వరకు వుండిపోయారు.

మచిలీపట్నం, గుడివాడ బస్సుల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం 11 గంటల వరకు బస్సులు నడపటానికి వీలులేకపోయింది.

విజయవాడ_నర్సాపురం, విజయవాడ_మచిలీపట్నం రైళ్ళను నిలిపివేశారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళను విజయవాడ_ఏలూరు లైన్ గుండా మళ్ళించారు. గతరాత్రి విజయవాడ చేరే రైళ్ళు సిగ్నల్స్ లేక, పర్వంలో పరిగా కవ్వింపక చాలాసేపు బయటనే ఆగిపోవలసి వచ్చింది.

విద్యుత్ సరఫరా

గత రాత్రి 10_30 గంటలనుండి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నేటి మ్యూహ్నం రెండు గంటలవరకు పునరుద్ధరించ బడలేదు. హైటెన్షన్ తీగలపై సహా పెక్కు తీగలను నరివేస్తున్నాడు.

పాలులేని పట్టణాలు

వాహనాలు పెళ్ళటానికి వీలులేని కారణంగా గుంటూరు, మచిలీపట్నం, ఏలూరు లకు నేటి ఉదయం పాల సరఫరా బంద్ అయింది.

విజయవాడలో ఆలస్యంగా పాలసరఫరా చేయడం జరిగింది.

విద్యుత్ లేని కారణంగా విజయవాడ ఆకాశవాణి "ఎ" స్టేషన్ కార్యక్రమాలను విజయవాడ"బి" స్టేషన్‌పై వ్రసారం చేశారు.

దిన వత్రికలు ఏవీ వెల్వడలేదు.

టెలిఫోన్స్

పట్టణంలో దాదాపు రెండు వందల టెలిఫోన్స్ పనిచేయటంలేదు. కొన్నిచోట్ల టెలిఫోన్ స్తంభాలు కూలిపోయాయి. మైక్రోవేవ్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

విద్యాసంస్థల మూసివేత

పట్టణంలో నేడు పెక్కు విద్యాసంస్థలను మూసివేశారు. కొన్ని పాఠశాలలు కూలి పోయాయి.

అఖిలభారత ఓరియంటల్ మహాసభ

ధార్వార్, నవంబర్ 5

నవంబరు 10 నుండి ధార్వార్‌లో

నవంబర్ 10 నుండి యిక్కడి కర్నాటక యూనివర్శిటీలో మూడు రోజులపాటు జరిగే 28 వ అఖిల భారత ఓరియంటల్ మహాసభకు దేశం మొత్తంనుండి సుమారు వెయ్యి మంది వ్రతినిధులు హాజరు కాగలరని ఆశిస్తున్నారు.

తెంబేళ్ళ కొకసారి జరిగే ఈ మహాసభ కర్నాటకలో జరగడం యిదే వ్రథమమని ఆహ్వానసంఘ అధ్యక్షులు, కర్నాటక యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఆర్. సి. హిరేమత్ నిన్న ఒక వత్రికా గోష్ఠిలో చెప్పారు.

రు. 60 కోట్లతో జూరాల ఇరిగేషన్ ప్రాజెక్టు

కేంద్ర అనుమతి కోరనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

గద్వాల్ (మహబూబ్‌నగర్), నవంబరు 5

రు. 60 కోట్ల వ్యయమయ్యే జూరాల ఇరిగేషన్ ప్రాజెక్టును అరవ వ్రణాళికలో చేపట్టడం జరగవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న యిక్కడచెప్పారు.

రెండు మూడు నెలలలో ఈ ప్రాజెక్టు వివరాలను కేంద్ర వ్రభుత్వ ఆమోదానికి పంపడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

ఇక్కడకు 8 కిలోమీటర్ల దూరంలోగల కొత్తపల్లిగ్రామంలో రు. 2 కోట్ల ఖర్చుతో వెంగళరాయ లిఫ్టు ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపనచేస్తూ నదికి రెండు వైపులా 1.14 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించేందుకు జూరాల నీటి పారుదల పథకానికి కృష్ణానది జలాల ట్రిబ్యునల్ 18 శతకోటి ఘనపుటడుగుల నీటిని కేటాయించిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

రెండు సంవత్సరాల లోగా నీటి పారుదల సౌకర్యాలు కల్పించే మీడియం, మైనర్ ఇరిగేషన్ పథకాలు చేపట్ట వచ్చని కేంద్రం తెలిపినట్లు ఆయన చెప్పారు. మేజర్ ప్రాజెక్టులనిర్మాణానికై చేపవుండబడుచా కొత్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములోసహా అయిదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టాలని రాష్ట్ర వ్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం వర్షాభావం వల్ల రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. సాధ్యమైనచోట్లలో మీడియం, మైనర్ ఇరిగేషన్ పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టి శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకోవాలని వ్రభుత్వం భావిస్తోంది. మనకు తగినన్ని అహారధాన్యాల సల్వలున్నాయి. నీటి పారుదల వథకాలు చేపడుతున్నాం. అందువల్ల వర్షాభావ పరిస్థితుల గురించి ఆందోళన చెందవలసిన పని లేదు అని ముఖ్యమంత్రి చెప్పారు.

మహబూబ్‌నగర్ వంటి వెనుకబడిన జిల్లాలలో కరువు సహాయక చర్యలకై అదనపు నిధుల వథకం, తరచు కరువుకుగురయ్యే వ్రాంతాల కార్యక్రమం, ఇతర వథకాల క్రింద లభ్యమయ్యే నిధులను సక్రమంగా వినియోగించి దుర్భిక్ష పరిస్థితి నెదుర్కోవాలని వ్రభుత్వం నిర్ణయించింది.

రాజోలిబండ వథకం క్రింద పున్న ఆయకట్టుకు మొదటి పంటకు నీటిని సరఫరా చేయాల్సిందిగా రాష్ట్ర వ్రభుత్వం తుంగభద్రా ఇరిగేషన్ బోర్డును కోరిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

రాష్ట్ర మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు వర్షంగిస్తూమిగిలిపోయిన నీటివారుదల వ్రాజెక్టులను పూర్తి చేయడమేగాక, కొత్త నీటిపారుదల వథకాలను కూడా రాష్ట్ర వ్రభుత్వం చేపడుతుందని, నిధుల కొరత సమస్యేలేదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారని చెప్పాడు.

17 మిగిలిపోయిన మీడియం ఇరిగేషన్ వ్రాజెక్టులలో యివ్వటికే 14 వ్రాజెక్టులు పూర్తయ్యాయని, మిగిలిన మూడు వ్రాజెక్టులు 1977 జూన్‌నాటికి పూర్తవుతాయని ఆయన చెప్పారు.

అంతకుముందు మీడియం ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రీ జె. రాజారావు వర్షంగిస్తూ వెంగళరాయ లిఫ్ట్ ఇరిగేషన్ వథకం వివరాలను తెలిపారు. ఈ వథకం 1978 జూన్ నాటికి పూర్తవుతుంది. ఇందులో గద్వాల్ తాలూకాలోని కొత్తపల్లి, గద్వాల్, వెంకంపేట్,ముల్కిపల్లి, పెరిలి, జమ్మిడిన్, బస్రిదెడువు, పుదూర్, బవపూర్ గ్రామాలు అలంపూర్ తాలూకాలోని తిమ్మాపురంగ్రామాలలోని 10 వేల ఎకరాలకు ఈ వథకంద్వారా నీటి సరఫరా నదుపాయం కల్పుతుంది.

ఈ వథకానికి తరచు కరువు సంభవించే ప్రాంతం అభివృద్ధి కార్యక్రమం క్రింద కేంద్ర వ్రభుత్వం రు. 1.37 కోట్ల సహాయం చేస్తుంది.

గమనిక

కోస్తా ప్రాంతంలోనూ, ప్రత్యేకించి విజయవాడ పరిసరాల్లో తుపానువల్ల విద్యుత్ సరఫరా, కమ్యూనికేషన్స్ సంబంధాలకు ఏర్పడిన తీవ్రఅంతరాయం కారణంగా నేడు విశాలాంధ్ర దినపత్రికనాలుగు పేజీలతోనే వెలువడుతున్నది. పాఠకులు, ఏజంట్లు గమనింపగల్గాము.

ఇట్లు,

మేనేజర్

బ్యాంకుల రుణాల మంజూరుపై ఆంక్షలు

రిజర్వ్ బ్యాంక్ ప్రకటన

బొంబాయి, నవంబరు 5

వ్రతి వాణిజ్య బ్యాంకు తన అవసరాలు, కాలనిర్ణయపు చెల్లింపుల నిమిత్తం రిజర్వ్ బ్యాంకువద్ద వుంచవలసిన నిల్వల మొత్తాన్ని బదుశాతం నుండి ఆరు శాతానికి పెంచాలని రిజర్వ్‌బ్యాంకు నిర్ణయించింది. ద్రవ్య పరమైన, రహకుసంబంధించి ఇటీవల ఏర్పడిన పరిణామం దృష్ట్యా రుణాలు తదితరరూపాలలో మంజూరుచేయజూనికి బ్యాంకుల వద్దగల వనరులను మరింత కర్మమద్ధం చేయటానికి రిజర్వ్‌బ్యాంకు ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం నవంబరు 13 తో ప్రారంభం కానున్న వారంనుండి అమలులోకి వస్తుంది.

నగదు, నిల్వల రాహుహాను పెంచినందున వాణిజ్య బ్యాంకుల కనీస నగదు, లిక్విడిటీ అవసరాలను (బ్యాంకుల అవసరాలు, కాల నిర్ణయ చెల్లింపులకు సంబంధించి) 38 శాతంనుండి 39 శాతానికి పెంచబడతాయి.

వాణిజ్య బ్యాంకులకు వ్రాసిన లేఖలో రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శ్రీ కె.ఆర్. పురీ పై విషయాన్ని తెలియజేశారు. అదనంగా స్థంభింపజేసిన మొత్తాలపై సంవత్సరానికి 3.5 శాతం చొప్పున వడ్డీ చెల్లించబడుతుంది.

జపాన్ ఉప ప్రధాని రాజీనామా

టోక్యో, నవంబరు 5

జపాన్ ఉప ప్రధాని టాకియోహకూడా నేడు రాజీనామాచేసి డిసెంబరు ఎన్నికల్లో అభిశంకోయ్‌కా పోటీకి గ్యోయకు నాయకత్వం వహిస్తానని వ్రకటించాడు.

పార్టీకిగాని, వ్రభుత్వానికిగాని వ్రధాని టాకియోమికి నాయకత్వాన్ని అంగీకరించలేనని గనుక అధికారపార్టీకి స్వస్తి చెప్పినట్లు ఫకూడా ఒక వత్రికా గోష్ఠిలో చెప్పారు.

పార్టీలో 70 శాతం సభ్యులు తోడ్పాటు తనకున్నదన్నారు. అయితే పోటీ ఎన్నికల కార్యాలయం పెడతారన్న వార్తలను నిరాకరించాడు.

వకూడా నాయకత్వాన ఆయన మద్దతుదార్లంతా కలసి చేరుగా "ఐక్యతా మండలి" ఏర్పరిచారు. మితిమనకసోనే అనుయాయులు వారు స్వస్తి చెప్పారు.

మికీ వకసోనే అభ్యర్థులకై ఎన్నికల్లో తాము ఎట్టి పరిస్థితుల్లో పనిచేయ బోమని "ఐక్యతా మండలి" వ్రకటించింది.

రెండవ వ్రపంచ యుద్ధకాలం నుండి జపాన్‌ను అవ్రతిహతంగా పాలించిన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ ఎన్నికలకు ముందు ఏని అధ్యక్షు తెలియచేశారు.

రుణాల మంజూరు విషయంలో కర్రపు శిక్షణను వాటించాలని, అనివార్యమైన వుత్పత్తి అవసరాలకు మాత్రమే రుణాలను మంజూరు చేయాలని ఆయన కోరారు.

రుణాలు మంజూరు సభ్యులను రూపొందించు కొనేటపుడు, రిజర్వ్‌బ్యాంకు నుండి లభించే రీ డిస్కౌంట్, రీ ఫైనాన్స్ సహాయం పరిమితంగానే లభిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (అక్టోబరు 22 వరకు) ద్రవ్య చలామణి అధికంగా జరిగినట్లు రిజర్వ్‌బ్యాంకు పరిశీలనలో వెల్లడైందని తెలిపారు. ఈ కాలంలో వ్రజల వద్ద ద్రవ్య చలామణి 9.7 శాతం (రు. 1294 కోట్లు) పెరిగిందని తెలిపారు.

గత సంవత్సరం యిదే కాలంలో 4.6 శాతం మాత్రమే (రు. 566 కోట్లు) పెరిగిందని తెలిపారు.

వాణిజ్య బాగంకులు మంజూరు చేసిన రుణాలు రు. 1364 కోట్లు పెరిగాయని తెలిపారు.

ఇటీవల కాలంలో ధరలు పెరుగుదల కవ్విస్తున్నదని, బోకు ధరల సూచి అక్టోబరు 16 తో ముగిసిన వారంలో 913.8 పాయింట్‌కుచేరుకున్నదనితెలిపారు.

ప్రస్తుత లోక్‌సభ గడువు మరో ఏడాదిపొడిగింపు

180_34 ఓట్లతో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 5

ప్రస్తుత లోక్‌సభ గడువును మరో సంవత్సరంపాటు పొడిగించేందుకు ఉద్దేశించబడిన బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

బిల్లుకు అనుకూలంగా 180 ఓట్లు, వ్యతిరేకంగా 34 ఓట్లు వచ్చాయి.

వ్రజాస్వామ్యం పనిచేయటానికి మౌలిక అంశాలుగాపార్లమెంటరీ వ్రజాస్వామ్యానికి, వయోజన ఓటింగ్ ద్వారా ఎన్నికల నిర్వహణకు వ్రభుత్వ నిబద్ధతను న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే పునరుద్ఘాటించారు.

బిల్లుపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్పుతూ పై విధంగా అన్నారు.

ఎన్నికలకు పూర్తిగా స్వస్తి చెప్పాలన్న ఉద్దేశ్యం వ్రభుత్వానికి అసమాత్రంగేదని అన్నాడు. పరిస్థితి కుదుటపడినట్లయితే అనుకున్నదానికంటె ముందుగానే ఎన్నికలు జరుగవచ్చునని ఆయన తెలియజేశారు.

పార్లమెంటు అధికత్వ, 44వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో కాంగ్రెసుపార్టీలో విభేదాలున్నట్లు వస్తున్నదని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా చేసిన విమర్శను ఆయన తిరస్కరిస్తూ "మన పార్టీ క్రమశిక్షణాయుత మయిందని, అదే సమయంలో స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి సభ్యులకు అవకాశం వుందని" శ్రీ గోఖలే అన్నారు.

విభిన్న సమస్యలపై కొంతమంది సభ్యులకు భిన్నాభిప్రాయాలుండవచ్చునని అన్నారు.

అయితే నివరకు మొత్తంగా పార్టీ తీసుకున్నవిర్ణయానికికట్టుబడివున్నారని అన్నారు.

రాజ్యాంగ సవరణబిల్లు ఆమోదించిన బదులుగాని కాంగ్రెసు సభ్యులు సుముఖంగా లేరన్న విమర్శలో అను ఏకీభవించబోనని చెప్పారు. ఏ దశలోకూడా వారు దానిని వ్యతిరేకించలేదు. తీవ్రమైన మార్పులను తీసుకవచ్చేందుకు మరికొన్ని నిబంధనలను పరిశీలించాలని మాత్రమే వారుకోరారనిఅన్నారు.

పార్లమెంటు అధికత్వత తీరుగులేనిది అన్న విషయంపై హామీ యివ్వాలని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా చేసిన డిమాండ్‌ను వ్రస్తావిస్తూ అనేకమార్లు అడిగినట్లు, వ్రధాన మంత్రి స్వయంగా ఈ విషయంపై హామీ యివ్వాలని అన్నారు.

బతుకుతో వేసారిన ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య

ఉంబడేమండే, నవంబర్ 5

ఇక్కడి వ్రభుత్వ హరిజన బాలికల హాస్టల్ లోని ఇద్దరు - సతీదేవి, ఈశ్వరి ముందుగా అనుకొని ఎలుకల మందుతిని ఆత్మహత్య చేసుకున్నారు.

మరో విద్యార్థిని లీలావతికూడా మందు తిన్నది. కానీ వ్రస్తుతం ఇక్కడి వ్రభుత్వ ఆస్పత్రిలో కోలుకుంటున్నది.

మందు మింగిన ముగ్గురు బాలికలూ అదివారం రాత్రి వాంతులు చేసుకుంటూఉండగా చూసి ఆస్పత్రికి పంపారు. సతీదేవి సోమవారం చనిపోయింది. మర్నాడు ఈశ్వరి ప్రాణాలు వదిలింది.

ఆత్మ హత్యలకు ముందు వారు తల్లి దండ్రులకు లేఖలు రాశారు. బతుకుతో విసిగి వేసారినందున ప్రాణాలు తీసుకుంటున్నామనీ, దీనికి ఇంకెవ్వరూ బాధ్యులు కాదని మాత్రం ఆ లేఖల్లో ఉంది. పోలీసులు తర్వాత్తు సాగిస్తున్నారు.

హైద్రాబాదులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, నవంబరు 5

హైదరాబాద్‌లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి పెలిస్రింటర్లు పని చేయలేదు. దీనివల్ల వార్తాసౌకర్యాలకు అంతరాయం ఏర్పడింది.

విశాఖలో కుంభవృష్టి, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలకు అంతరాయం

విశాఖపట్నం, నవంబరు 5

బంగాళాఖాతంలో ఏర్పడినవాయుగుండం పరిణతంగా విశాఖపట్నంలో మొన్న రాత్రి, నిన్న భారీవర్షాలు కురిశాయి. విపరీతమైన వేగంతో గాలులువీచాయి. పరిణతంగా పట్టణంలో విద్యుత్ సరఫరాకు కొంత అంతరాయం ఏర్పడింది. టెలిఫోన్‌లు పనిచేయలేదు. పట్టణంలోని పల్లపు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. పరిణతంగా ఆ ప్రాంతాలలో గుడిసెలలో నివసించేవారు ఖాళీచేసి వెళ్ళిపోవలసి వచ్చింది.

విశాఖపట్నంలో 6 సెంటీమీటర్లు, విశాఖ విమానాశ్రయం, కళింగపట్నం, పెద్దాపురం లలోఒక్కొక్కచోట 3 సెంటీమీటర్లచొప్పున అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో ఒక్కొక్కచోట సెంటీమీటరు వ్రకారం వర్షం పడినట్లు రికార్డు అయింది.

ఈ సంవత్సరం వర్షకాలం వ్రారంభ మైన తరువాత విశాఖలో ఇంత భారీ వర్షాలు కురవడం ఇదే వ్రథమం.

పరిశ్రమలశాఖ, కార్పొరేషన్ల మధ్య సమన్వయంలో లోపం

రాష్ట్రస్థాయి పరిశ్రమలశాఖ సదస్సులో ముఖ్యమంత్రి విచారం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబర్ 5

రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు-పరిశ్రమల శాఖకు మధ్య సమన్వయం లోపించిందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ పరిశ్రమల శాఖ రాష్ట్రస్థాయి ఆఫీసర్ల సదస్సుకు జూబ్లీహాలులో వ్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

కార్పొరేషన్లన్నింటినీ పరిశ్రమల శాఖచే సమన్వయ పరచేందుకు వానిని కేంద్రీకృతమైన ఒకే చట్టంలోకి తీసుకరావాలని ఆయన తెలియజేశారు.

జిల్లాస్థాయిలో యిప్పటి వచ్చినట్టు కార్పొరేషన్ల ఉద్యోగులు నియమించుకునే వద్దతి సహింపరానిదని ముఖ్యమంత్రి తీవ్రంగా హెచ్చరించారు.

అగవసరంగా నియమించుకున్న ఉద్యోగులను యిప్పటికైనా ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

పరిశ్రమల శాఖలో చాలా కాలంగా భర్తీ వున్న ఉద్యోగాలను త్వరలో పూరించవున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలోని వివిధ వ్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అనుగుణమైన వ్రాజెక్టు నివేదికలను, సర్వేలను పరిశ్రమల శాఖ సిద్ధంచేసి వుంచాలని, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంసిద్ధతను వ్రకటించే యువ పారిశ్రామికవేత్తలకు యిది ఎంతో సహాయకారిగా, వ్రోత్సాహకరంగా వుంటుందని ఆయన వివరించారు.

సదస్సుకు పరిశ్రమల శాఖ వ్రతినిధులతో పాటు కార్పొరేషన్ల వ్రతినిధులు, వ్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

చిన్న, మధ్య పరిశ్రమల మంత్రి శ్రీ వైనారాయణస్వామి సదస్సుకు అధ్యక్షత వహించారు.

స్వయం ఉపాధి కల్పన వథకం క్రింద కేంద్రం యిచ్చే సహాయం పునరుద్ధరించబడినచో రాష్ట్ర వ్రభుత్వం ఈ వథకాన్ని పునరుద్ధరిస్తుందని మంత్రి అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ జయభారతరెడ్డి తొలుత స్వాగతం చెప్పారు.

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభలో విస్తృత తోడ్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 5

44 వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నిన్న రాజ్యసభలో అసంపూర్తిగా జరిగిన చర్చ సందర్భంగా బిల్లుకు విస్తృత తోడ్పాటు లభించింది. 44 వ రాజ్యాంగ సవరణ బిల్లు వ్రజల భావాల వ్యక్తీకరణ అని పలువురు సభ్యులు అన్నారు. భారత దేశ చరిత్రలోఇది కీలకమైనమలుపుఅని సభ్యులు తెలియచేశారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. సి. భగవతి వ్రసంగిస్తూ రాజ్యాంగం శిలాశాసనంపంటిది కాదని అన్నారు. సామాజిక ఆర్థిక పరిస్థితుల మార్పులకు అనుగుణంగారాజ్యాంగాన్ని పవరించవలసిన అవసరం ఏర్పడిందని చెప్పారు.నిర్ణయపట్టభద్రాలన్నివెల్లడిస్తూ పార్లమెంటు,న్యాయవ్యవస్థ,కార్యనిర్వాహకవర్గాల పరిధిని స్పష్టంగా నిర్వచించడం జరిగిందని ఆయన అన్నారు.

కొన్నిపెట్టుబడిదారీ దేశాలతో సహా అనేక దేశాలలో ఆస్తి హక్కు వ్రాథమిక హక్కుగాలేదని సోదాహరణంగాఆయన వివరించారు.

వ్రగతిశీలవర్గాల అమలు గతంలో మనం ఎదుర్కొన్న కొన్ని అవరోధాలను ఈ బిల్లు తొలగించ గలదని కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి. పి. సింగ్ బిల్లుపట్ల హర్షాన్ని వెల్లడిస్తూ తెలియజేశారు.

సామాజిక న్యాయాన్ని కల్పించేందుకు వ్రభుత్వం చేసిన పట్టాలు న్యాయస్థానాలలో అనేక చిక్కులను ఎదుర్కొన్నాయి. ఈ పరిస్థితి నివారించేందుకు పార్లమెంటు అధికత్వను పునరుద్ఘాటించేందుకు బిల్లు ఉద్దేశింపబడిందని ఆయన అన్నారు.

కీలకమైన మలుపు

కాంగ్రెస్ సభ్యులు శ్రీహర్షదేవ్‌మాలవ్యా మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో బిల్లు కీలకమైన మలుపుపంటిదని అన్నారు. బిల్లువ్రజల భావాలను వ్యక్తం చేస్తున్నదని చెప్పాడు.

నామినేటెడ్ సభ్యులు శ్రీ వి. ఎస్. రెడ్డి మాట్లాడుతూ బిల్లుకు హృదయపూర్వక తోడ్పాటును వ్రకటించారు. రాజ్యాంగం శిలాశాసనంపంటిదికాదు. అది సజీవమైంది. వ్రజల ఆశలు, ఆశయాలను వ్రతిబింబించేదిగా రాజ్యాంగం వుండాలని ఆయన అన్నారు.

అర్థరహితమైన విమర్శ

రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని బిల్లు దెబ్బతీస్తున్న దన్న విమర్శ అర్థరహితమైనదని అన్నారు.

మౌలిక స్వరూపం అన్న సిద్ధాంతానికి స్వస్తి చెప్పేందుకు బిల్లులోని 39 వ క్లాజు ఉద్దేశింపబడిందని ఆయన అన్నారు.

మౌలిక స్వరూపం అన్న సిద్ధాంతానికి ఎంత త్వరగా స్వస్తి చెపితే అంత మంచిదని ఆయన అన్నారు. పార్లమెంటుఅధికత్వను కొంత మంది న్యాయమూర్తులకు వదిలివేయరాదని అన్నారు.

అంతరాలే సూచన

"భారత అవసరాల కన్నా వ్రస్తుత రాజ్యాంగసవరణలు చాలాతక్కువగా" వున్నాయని కాంగ్రెసు పక్షం నుండి తొలివక్త శ్రీ ఎ. ఆర్. అంతూలే అన్నారు.

వాస్తవంగా వ్రజలకు ఎక్కువ బాధ్యులుగా న్యాయవ్యవస్థను చేయాలి, ఫ్రాన్స్‌లో మాదిరిగా న్యాయమూర్తులకు క్రమశిక్షణా సంఘాలు లోక్ దానిని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

ఈ మండలి న్యాయమూర్తుల పాడు ధ్యాన్ని పరిశీలిస్తుందనీ, కేసులవిషయంలో తమ స్వంత రాజకీయాలను తొప్పించారో లేదో పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

ఎన్నికలు జరిపించాలనే డిమాండ్‌ను వ్రస్తావిస్తూ దేశంలో 80 శాతం మేరకుగల పేద వ్రజానీకం ఎన్నికల విషయం పట్టించుకోవడంలేదనీ వారు సామాజిక, ఆర్థిక సమస్యలపట్ల ఆతురతతో వున్నారని అన్నారు.

కొన్ని వ్రతిపక్ష పార్టీలను తీవ్రంగా విమర్శిస్తూ రాష్ట్ర శాసనసభలసాధారణ నిర్వహణను స్తంభింపజేసేందుకు వెనుకాడని వీరు పార్లమెంటును "వాకిరేవు"గా ఉపయోగించుకునేందుకు వ్రయత్నించారనీ, వ్యక్తిగత దూషణలకు పూనుకున్నారనీ, కాంగ్రెసుకు బిల్లును ఆమోదించే అధికారం లేదని చెప్పే హక్కు వారికి లేదని ఆయన అన్నారు.

రాజ్యాంగ సవరణలను గట్టిగా బలపరుస్తూ దేశంలో వ్రాథమిక హక్కులను ఎంతమంది అనుభవిస్తున్నారని ఆయన వ్రశ్నించారు.

మద్రాసు, నవంబరు 5

అన్నామలై నగర్‌లో అన్నామలై విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 8 వ తేదీన జరిగే కాన్వొకేషన్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె వ్రహ్మానందరెడ్డి వ్రారంభిస్తారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

సంచార పుస్తక ప్రదర్శన

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల కార్యక్రమం

9_11_76	పాయకరావుపేట సక్కపల్లి
10_11_76 నుండి 11_11_76	యలమంచిలి దిమిలి తాళ్ళపాలెం మాకవరపాలెం
12_11_76	నర్సీపట్నం కె. డి. పేట కొయ్యూరు
13_11_76 నుండి 14_11_76	చింతపల్లి సీలేరు డొంకరాయి
15_11_76	అనకాపల్లి
16_11_76	చోడవరం
17_11_76	మాడుగుల
18_11_76	శ్రీహరిపురం మల్కాపురం సింధియా
19_11_76 నుండి 20_11_76	విశాఖపట్టణం సింహాచలం, సీకమ్మధార
21_11_76	పెందుర్తి క

విశాలాంధ్ర

1976 నవంబరు 6 శనివారం

ఇప్పుడు అతివృష్టి...

రాష్ట్రమంతటా నిన్న మొన్నటిదాకా అనావృష్టి... ఈనాడు కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి... రైతాంగం యిక్కట్లు చెప్పనవసరం లేదు. రెండూ గోరుచుట్టుపై రోకటిపోటుగా పరిణమించాయి. అనావృష్టి ప్రాంతాలలో సహాయక చర్యలు యింకా మమ్మరంగా కొనసాగించకుండానే అతివృష్టి కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవలసిన పరిస్థితులు కలగడం చాలా ఆందోళనకరమైనది.

బంగాళా ఖాతంలో ఏర్పడిన తుపాను ఫలితంగా మొదటి దఫా సంభవించిన భారీ వర్షాల మూలంగా నెల్లూరు జిల్లాలో జలప్రళయం కలిగింది. పంటలతో సహా విపరీతమైన నష్టాలు సంభవించాయి. మొత్తం రెండు మూడు కోట్ల రూపాయల పైగా నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది.

తిరిగి నిన్న కోస్తా ప్రాంతం అంతటా నెల్లూరునుండి విశాఖపట్నం వరకు ఆకాశం చిల్లులు పడినట్లు కుండపోతంగా వర్షం కురిసింది. ముసెన్నడూ లేనంత స్థాయిలో పెనుగాలులు వీచాయి. కోతకు వచ్చిన మొదటి పంటతో సహా అన్ని రకాల మెట్టపంటలకు తీవ్రమైన నష్టం కలిగినట్లు తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది. ప్రత్యేకంగా చెరకు పూర్తిగా దెబ్బతిన్నట్లు భావించ బడుతున్నది. వాయుగుండం ప్రభావంతీవ్రంగా వుంటుందని గూడా హెచ్చరికలు చేయబడుతున్నాయి. ఇంకే మాత్రం వర్షం పడినా పొగాకు, పత్తి వంటి వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వున్నది. ఇప్పటికే గోదావరి నదికి గండిపడిన కారణంగా గోదావరి డెల్టా ప్రాంత రైతాంగం నానా యిక్కట్లు పడుతున్నది.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం అతివృష్టి, అనావృష్టి ప్రాంతాలలో తక్షణసహాయక కార్యక్రమాలు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవడం అవసరం. గతసంవత్సరం కూడా అనావృష్టికి గురైన రాయలసీమవంటి ప్రాంతాలకు ముమ్మర ప్రాతిపదికపై సహాయాన్ని అందచేయాలి.

శిస్తు రెమిషన్, పన్ను బకాయీలు, రుణాల వసూలు నిలుపుదలతోపాటు అవసరమైన సహాయక చర్యలు తీసుకొంటున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు. అలాగే ఆహార ధాన్యాల సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకొని తరుగు ప్రాంతాల తక్షణావసరాలను తీర్చాలి. అతివృష్టి, అనావృష్టి అడక తైరలో నలుగుతున్న రాష్ట్ర ప్రజలిని ప్రధానంగా రైతాంగాన్ని కాపాడడానికి అటు కేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వం తగు శ్రద్ధతో ముందుకు రావడం అవసరం.

సెక్రటేరియట్‌లో ఆలస్యంగా వచ్చే సిబ్బంది 8 శాతం

మద్రాసు, నవంబరు 5

సెక్రటేరియట్ సిబ్బందిలో 8 శాతానికి పైగా 10 నిముషాల కంటె ఎక్కువ ఆలస్యంగా ఆఫీసుకు వస్తున్నట్లు నేడు కనుగొన్నారు.

నోటిఉదయండిప్యూటీ కార్యదర్శి అండర్, కార్యదర్శి జరిపిన ఆకస్మిక తనిఖీలో ఈ విషయం వెల్లడైంది. కార్యాలయంలో నాలుగువేలమంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో 321 మంది ఆలస్యంగా వచ్చారు. సిబ్బంది చూమూలుగా 10 నిముషాలు ఆలస్యంగావచ్చేందుకు అనుమతిపుంది. 10గంటలకు ఆఫీసుకు రావలసి వుంది.

ఆలస్యంగా వచ్చిన వారి యెడల శిక్షణా చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ అధికారి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలకు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల విస్తరణ

మంత్రి శ్రీ శంకర్ ఘోష్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 5

గ్రామీణ ప్రజలకు సహాయంచేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకుతోడుగా గ్రామీణప్రాంతాలలోని పనిలకు సహాయం చేయడానికి ట్రేడ్‌యూనియన్ పుద్యమం కృషి చేయాలని కేంద్ర పరిశ్రమలశాఖల స్టేట్ మంత్రి శ్రీ శంకర్ ఘోష్ చెప్పారు.

యజమానులపాత్ర, ఆర్థికాభివృద్ధిలో ట్రేడ్‌యూనియన్‌లు అన్న అంశంపై ఢిల్లీ రోబర్కిట్ ఏర్పాటుచేసిన ఒక సెమినార్‌ను ప్రారంభిస్తూ నిర్మాణాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ట్రేడ్‌యూనియన్‌లు మరింత సమర్థవంతమైన పాత్రను నిర్వహించడానికి వీలుగా ట్రేడ్ యూనియన్లు తమ సంస్థలను క్రమబద్ధం చేసుకోవాలని కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తృతం చేయాలని ఆయన చెప్పారు.

హుజూరాబాద్‌లో డిగ్రీ కళాశాల

మంత్రి హామీ

హుజూర్‌బాద్ నవంబర్ 5

వరంగల్‌జిల్లా హుజూరాబాద్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు. సబ్ బస్‌డిపో నిర్మాణానికి కృషి చేయగలనని రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి యిక్కడ చెప్పారు.

పర్శుల్ల జూనియర్ కళాశాల అవరణలో కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎస్. వెంకట్రామయ్యకు జరిగిన సన్మాన సభకు అధ్యక్షత వహిస్తూ సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని కనీసం 5 శాతం సొమ్ము చెలించిన ఉద్యోగులకు గృహాలను నిర్మించటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ఆయన చెప్పారు.

గ్రామాలలో పేద ప్రజలకు ఇళ్ళను కట్టించే పథకాన్ని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

తనకు జరిగిన సన్మానానికి డాక్టర్ వెంకట్రామయ్య కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయ కృషి ద్వారా ప్రభుత్వానికి తోడ్పడాలని, తెలంగాణాలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం మంచి కృషి చేస్తుందని చెప్పారు.

శాసన సభ్యులు వి. రాజేశ్వరరావు గ్రామ సర్పంచ్ శ్రీ బి. జగన్నాథనాయుడు ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వెంకట రామాచారి స్వాగతం చెప్పారు.

బి. రా. స., నవంబరు 5

బి. రా. స. బాలల అత్యవసర నిధికి (యునిసెఫ్) భారత్ నేడు రు. 109 లక్షల నిధి ప్రకటించింది.

మలేరియా నిర్మూలన పథకం అమలుకు కేంద్ర సహాయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబర్ 5

రాష్ట్రంలో మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు జాతీయ పథకంలో భాగంగా మలేరియా నిర్మూలన మందులు తుల్లడానికి రు. 50 లక్షల విలువ చేసే క్రిమి సంహారక ఔషధాలు, పరికరాలను సరఫరా చేయడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

ప్రస్తుత సంవత్సరం మొదటి ఎనిమిది నెలలలో రాష్ట్రంలో 98 వేల మలేరియా కేసులను కనుగొన్నారు. గత సంవత్సరంతో పోల్చితే కేసుల సంఖ్య యెక్కువే.

1969 లో మలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం అమలు ప్రతి సంవత్సరం రు. 225 లక్షల ఖర్చవుతుంది. ఇందులో రు. 90 లక్షలు కేంద్రం భరిస్తుంది. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులవలన యీ కార్యక్రమం అమలు 70లో మందుట పడింది.

ఈ కార్యక్రమం క్రింద ప్రతి 15 రోజుల కొకసారి మలేరియా నిర్మూలన పథకం సిబ్బంది ప్రతి యింటికి వెళ్ళి మలేరియా గురించి విచారించి పరీక్ష చేస్తారు.

1970 తర్వాత నిధుల కొరత వల్ల శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి ప్రాంతాలలో మలేరియా కేసుల సంఖ్య పెరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో 180 మంది అధ్యాపకులకు మూడు రోజుల రక్త పరీక్ష విషయంలో శిక్షణ యిచ్చారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో గిరిజన ప్రాంతాలలో కూడా అధ్యాపకులకు మలేరియా నిర్మూలన కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు మలేరియాను గుర్తించడానికి అవసరమైన పరికరాలు యిచ్చి నెలకు రు. 25 చెల్లిస్తారు.

ఈ పథకం క్రింద గిరిజన ప్రాంతాలలోను యితర ప్రాంతాలలోను మలేరియా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

బి. డి. ఓ. ల పర్యవేక్షణ క్రింద విశాఖజిల్లాలో 155, శ్రీకాకుళంలో 120, ఖమ్మం జిల్లాలో 122 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల పనివిధానాన్ని పరిశీలించిన అనంతరం ఈ పథకాన్ని యితర ప్రాంతాలకు కూడా విస్తరింప జేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

శ్రీ విశ్వనాథ రచనల ప్రచురణకు నిర్ణయం

హైద్రాబాద్, నవంబర్ 5

గత ఆదివారం ఇక్కడ కళాభవన్‌లో మాజీమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన సమావేశమైన విశ్వనాథ సత్యనారాయణ స్మారక కమిటీ సాధ్యమైనంత త్వరలో శ్రీ విశ్వనాథ రచనలను సేకరించి ప్రచురించాలని నిర్ణయించింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ జీవిత చరిత్రను ప్రచురించుటకు అవసరమైన సమాచారాన్ని సేకరించాల్సిందిగా ప్రొ॥ దివాకర్ల వెంకటావధానిని, శ్రీ జువ్వాది గౌతమరావును కమిటీ కోరింది. తెలుగు భాషల్లో విశ్వనాథ పీఠాలను ఏర్పాటుచేయాల్సిందిగా రాష్ట్రంలోయూనివర్శిటీలనుకమిటీ కోరింది.

"విశ్వనాథ విద్యాపీఠం" ఏర్పాటుచేయుటకు, శిలా విగ్రహాన్ని ఆవిష్కరించుటకు నిర్ణయం జరిగింది.

ప్రముఖ కవులు హాజరైన సమావేశానికి కూడా శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. సమావేశం శ్రీ విశ్వనాథకు శ్రద్ధాంజలి ఘటించింది.

ఈ సమావేశం అంతర్జాతీయ తెలుగు సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు సమావేశంలో ప్రసంగించారు.

ఫ్రీవర్స్ ఫ్రంట్ సభ్యుల సంతాపం

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మృతికి ఫ్రీవర్స్ ఫ్రంట్ సభ్యులు సమావేశమై ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

సమావేశానికి శ్రీ జంధ్యాల అంజనేయులు అధ్యక్షత వహించారు.

శ్రీ తుంగదుర్తి విశ్వనాథశాస్త్రి, సూర్యాపేట మున్సిపల్‌వైస్ చైర్మన్ డా॥ శర్మ, శ్రీమతి సీతామహాలక్ష్మి, శ్రీ వై. రామకృష్ణారావు, శ్రీ వి. మధుసూదనరావు ప్రసంగించారు.

సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

(వి.వి.)

చేనేత రంగంలో జనతా చీరెలు, ధోవతులు

విజయనగరం, నవంబర్ 5

జనతా చీరెలు, ధోవతులు రాంటి కంట్రోలు వస్త్ర ఉత్పత్తిని చేనేత రంగానికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర ప్రభుత్వ అదేశాల మేరకు, రాష్ట్రంలో కంట్రోలువస్త్ర ఉత్పత్తిలో 5వేల మగ్గాలుపొర్గానేట్లు చేయాలనిరాష్ట్రప్రభుత్వం తలపెట్టింది.

ఈ విషయమై రాష్ట్ర చేనేత, జౌళి డైరెక్టర్ అదేశాల నుసరించి గత నెల 20 న యిక్కడ శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని చేనేత సహకారసంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఈ రెండు జిల్లాలలో సహకారరంగంలో 1410 మగ్గాలను చేర్చుకోడానికి 31 సహకార సంఘాలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

మెక్‌నమారా పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబరు 4

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద్ ఆహ్వానంపై వారితో అరు రోజుల పర్యటన నకై ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు రాబర్ట్ మెక్‌నమారా యీవారం రానున్నారు.

నవంబరు 6 న సతీసమేతంగా భారత్ వచ్చి రెండు రోజుల మకాం అనంతరం సహాయకులతో సహా హైదరాబాద్ వెళ్ళి నవంబరు 8 కి ఢిల్లీ వస్తారు.

10 వ తేదీన ప్రధాని శ్రీమతి గాంధీని 11 న రాష్ట్రపతిని మెక్‌నమారా కలుసుకుంటారు.

సుబ్రహ్మణ్యంతో కాక వ్యవసాయ మంత్రి జగ్‌జీవన్‌రామ్, పరిశ్రమల మంత్రి టి.ఎ.పాయ్, వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ ఛటోపాధ్యాయలతో ఆయన చర్చలు జరుపుతారు. మర్నాడు భారత వాణిజ్యమండలి బృందం, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్‌ను కలుసుకుంటారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

ఆర్థిక మంత్రిచే బహూకరణ

హైదరాబాదు, నవంబరు 4

"అత్యవసర పరిస్థితిలో నేను చూసిన ప్రయోజనాలు" అన్న అంశంపై రాష్ట్ర సమాచారశాఖవారు డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి బహుమతులు అందిస్తారు.

జంట నగరాలకు చెందిన విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలు రవీంద్ర భారతిలో నిర్వహించారు.

గాంధీ మెడికల్ కాలేజివిద్యార్థి శ్రీ ఎ. వి. ఆర్. శేషుబాబు, హోం సైన్స్ కాలేజి విద్యార్థిని కుమారి వి. జె. పద్మిని మొదటి యార్, మహిళల విశ్వవిద్యాలయ కాలేజి విద్యార్థిని కుమారి యోగజోత్స్నలువరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు.

ముందుగా సమాచార పౌరసంబంధశాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యం నిస్సా స్వాగతం పలికారు.

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎన్. గోపాల కృష్ణమూర్తి వందనసమర్పణచేశారు.

(వి. వి.)

రొడీషియా సైన్యానికి భారీ నష్టాలు

మొజాంబిక్ సరిహద్దుగస్తీకేంద్రంపై దాడిసందర్భంగా

మాపుటో, నవంబరు 5

మొజాంబిక్‌లోని మాచిపాండ్ సరిహద్దు గస్తీ కేంద్రంపై రొడీషియా సైన్యాలు దాడి చేశాయని మొజాంబిక్ వార్తా సంస్థ తెలియజేసింది. రొడీషియా సైనికులు ఫిరంగులు, యితర ఆయుధాలను వినియోగించారని తెలిపింది.

రొడీషియా సైనికులను మొజాంబిక్ సైన్యాలు తీవ్రంగా ప్రతిఘటించాయని, పోరాటంలో రొడీషియా సైనికులు అనేక మంది మరణించారని తెలిపింది. మొన్న సాయంత్రం రెండుసార్లు దాడి చేసిన తరువాత తిరిగి నేడు రొడీషియా సైన్యాలు ఈ దాడి జరిపాయి.

న్యాయనిపుణుల సమావేశం

జెనీవా, నవంబరు 5

రొడీషియా సమస్యపై ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న సంప్రదింపులలో పాల్గొంటున్న ఆఫ్రికా, శ్వేతజాతి ప్రతినిధి వర్గాల న్యాయ నిపుణులు నిన్న యిక్కడ సమావేశమయ్యారు.

రొడీషియాలో మెజారిటీ పరిపాలన, చట్టబద్ధమైన స్వాతంత్ర్యానికి సంబంధించి తీసుకోవలసిన చట్టబద్ధమైన, రాజ్యాంగపరమైన అంశాలను చర్చించేందుకు ఈ సమావేశం జరిగింది.

కొత్తగూడెంలో ట్రాఫిక్ భద్రతా వారోత్సవం

కొత్తగూడెం, నవంబర్ 4

ట్రాఫిక్ నిబంధనలుపాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, అక్టోబర్ 24 నుండి 30 వరకు వారం రోజులపాటు ఖమ్మంజిల్లా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ భద్రతా వారోత్సవాన్ని జరిపారు. పట్టణంలో సుగ్గుడు యస్. బాలు శ్రీయుతులు ఎస్. వెంకటరెడ్డి, రామిరెడ్డి, కేశవ రెడ్డిలు 60 మంది కానిస్టేబుల్స్ మరో నలుగురు మహిళా కానిస్టేబుళ్ళ సహాయంతో అక్టోబర్ 28 వ తేదీన ప్రధాన రోడ్లలో కూడళ్లలో గస్తీలు తిరిగారు.

మద్యం సేవించి వాహనం నడపరాదు, ప్రమాదమైన రూపాల్లో నెమ్మదిగా పోవాలి. వాహనం సరిగా మూసుకొని నడుపు, నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ గస్తీలు హెచ్చరించారు. ముందు వెళ్ళే వాహనాన్ని అతివేగంతో ఓవర్ టేక్ చేయకూడదు. అని నిబంధనలు పాటించారు. ఈ కార్యక్రమం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. యల్. నారాయణ అధ్వర్యంలో జరిగింది.

సభలు-సమావేశాలు

నర్సీపట్నం గోదావరిజిల్లా విద్యార్థిఫెడరేషన్ కార్యకర్తల సమావేశం యీనెల 7వ తేదీ పగలు 12 గంటలకు విజయనగరంలోని జిల్లా ఫెడరేషన్ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా కావలి తాలూకా కమ్యూనిస్టు పార్టీ సమావేశం యీనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు కావలిలో జరుగుతుంది.

* * *

గూడూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ శాఖా కార్యవర్గపు, జిల్లా సమితి సభ్యుల సమావేశం యీనెల 9వ తేదీ సాయంత్రం 2 గంటలకు గూడూరులో జరుగుతుంది.

* * *

గుడివాడ డివిజన్ స్వాతంత్ర్య సమర యోధుల సర్వసభ్య సమావేశం ఈ నెల 7 వ తేదీ పగలు 1 గంటకు గుడివాడ అర్యవైశ్య కళ్యాణ మంటపంలో జరుగుతుంది.

రాజ్యాంగాన్ని యథాతథంగా వుంచాలనడం ప్రమాదం

గుంటూరు సదస్సులో పలువురు వక్తల స్పష్టీకరణ

గుంటూరు, నవంబరు 5

25 సంవత్సరాల క్రితం చేసిన రాజ్యాంగాన్ని యథాతథంగా వుంచాలనడం ప్రమాదకరమైనదని, మారుతున్న పరిస్థితులను అనుగుణంగా మార్చుకొనవలసిన అవసరం ఏర్పడింది అని పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడైన గుంటూరులో ఈ నెల 3 వ తేదీన జరిగిన సదస్సులో వక్తలు స్పష్టీకరించారు.

ట్రాడీపేట సెంటర్‌లోని ఇస్కాన్ కార్యాలయంపై రాజ్యాంగ సవరణలపై సదస్సు ఏర్పాటు చేశారు.

ప్రముఖ న్యాయవాది, ఇస్కాన్ జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ గోళ్ళముడి నారాయణరావు అధ్యక్షత వహించారు.

న్యాయవాది శ్రీ జొన్నలగడ్డ జోషి మాట్లాడుతూ దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళటంలో రాజ్యాంగం ఒక మార్గదర్శని మన గమ్యాన్ని గురించి స్పష్టంగా అనాడు రాజ్యాంగాన్ని రాసుకొనలేక పోయామని అన్నారు.

నేడుకూడా రాజ్యాంగాన్ని పరిశీలిస్తే జాతీయ ప్రయోజనాలకు పురోగతికి రాజ్యాంగంలో అవరోధాలు ఏర్పడినవని శ్రీ జోషి పేర్కొని, నేడు దేశప్రయోజనాలనుకాపాడుటకు, పేద వర్గాల పురోగతికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్యాంగ సవరణలు చేయడానికి పునఃప్రమించారని తన చర్యను బలపర్చాలని శ్రీ జోషి అన్నారు.

రిటైర్డు జడ్జి శ్రీ వెంకటేశ్వరరావుమాట్లాడుతూ రాజ్యాంగ సవరణలు చేసే హక్కు పార్లమెంటుకు ఉన్నదని, లేదని రెండు భిన్నాభిప్రాయాలున్నవని పేర్కొని రాజ్యాంగంలో అదేకాక నూతన త్రాలకు ప్రాథమిక హక్కులకు మధ్య వైరుధ్యం వున్నదని, మానవుడు హక్కులలో జన్మించలేదని, జన్మించి హక్కులుసాధించుకొన్నారని అన్నారు.

ప్రాథమిక హక్కులు కాపాడాలి అనే వాదనలో, రాజ్యాంగాన్ని సవరించరాదనే వాదనను స్వప్రయోజనవాదులు ప్రజలను పెడమార్గం పట్టించేందుకు సృష్టించిన వాదన అని శ్రీ వెంకటేశ్వరరావు నిశితంగా విమర్శించారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం చేసిన ప్రతి చట్టాన్ని కోర్టులు చెల్లవని అడ్డుతగులుతున్న క్లిష్టపరిస్థితిలో రాజ్యాంగాన్ని సవరించకొనక ఏం చేయాలి అని ప్రశ్నించారు.

రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు వుందో లేదో నిర్ణయించే అధికారాన్ని న్యాయమూర్తులకు ఎవ్వరూ ఇవ్వలేదని వారంతట వారే పుచ్చుకున్నారని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

రాజ్యాంగాన్ని మార్చే అధికారం పార్లమెంటుకువున్నదనిరాజ్యాంగంలోనే పేర్కొనబడినదని శ్రీ కొల్లి నాగేశ్వరరావు స్పష్టం చేస్తూ పాసిస్టు శక్తుల ప్రమాదాన్ని నిరోధించి, ప్రజల సంక్షేమమునకు దేశపురోభివృద్ధికి రాజ్యాంగ సవరణలు తప్పనిసరిఅని, అయితే ఇందులో కొన్ని లోపాలు లేకపోలేదని అన్నారు.

మార్క్సిస్టుపార్టీ పైఫరిని శ్రీ నాగేశ్వరరావు నిశితంగాఖండిస్తూబలప్రయోగంతో రాజ్యాంగాన్ని నికిలప్రయోగిస్తే అధికారం న్యాయమూర్తులు చేతన్నారని, నేడు వారే న్యాయమూర్తుల జోక్యాన్ని బలపరచడం విచిత్రంగా వున్నదని శ్రీ నాగేశ్వరరావు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి శ్రీ రామనరసింహారావు మాట్లాడుతూ రాజ్యాంగంలో సవరణలేకాక, అవసరమైతే రాజ్యాంగాన్నే మార్చే అధికారంకూడా పార్లమెంటుకు వుండాలని విద్యార్థి ఫెడరేషన్ భావిస్తున్నదని అన్నారు.

ప్రాథమిక హక్కుల పేరిట దేశంలోగల సామాజిక వనరులు వర్గజులకు వినియోగపడుటకు అవరోధాలు ఏర్పడినవని శ్రీ రామనరసింహారావు పేర్కొని, అన్ని హక్కులు సోషలిజం గమ్యానికి చేరుటకు అవరోధంగా వున్నదని దీన్నిరద్దు చేయాలని అన్నారు.

అధ్యక్షులు శ్రీ గోళ్ళముడి నారాయణరావు రాజ్యాంగ సవరణలు న్యాయస్థానాలను గాని, న్యాయమూర్తులనుగాని చిన్న చూపు చూడటం లేదని, ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చుటకే రాజ్యాంగ సవరణలు ఉద్దేశింపబడినవని తెలియజేశారు.

ప్రాథమిక రాధ్యతలు అను సవరణ తమ హక్కుల కొరకు పోరాడుటకు అడంకమవుతుందని కమ్యూనిస్టులు భావించి వ్యతిరేకిస్తున్నారని ఆ భావన సరికాదని, అడ్మిని స్ట్రేటివ్ ట్రిబ్యునళ్ళు వున్నందున సర్వీసులో వున్నవారికి హక్కులు కాపాడు కొనుటకు అవకాశ మున్నదని శ్రీ నారాయణరావు అన్నారు.

జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ యన్. వెంకటప్పయ్య ప్రసంగిస్తూ రాజ్యాంగ సవరణలలో కొన్ని అంశాలు సామాన్య ప్రజలఅవసరాలకు ఎట్లా అవరోధాలవుతాయో వివరించారు.

సభా ప్రారంభంలో లా విద్యార్థి శ్రీ రాధాకృష్ణ సదస్సు ప్రాధాన్యతను వివరించి, వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

(వి. వి.)

శ్రీ అచ్యుతమీనన్ ఆరోగ్యం మెరుగు

తిరువనంతపురం, నవంబర్ 5

స్వల్ప అస్వస్థత కారణంగా గత వారం ఇక్కడ మెడికల్ కాలేజి ఆస్పత్రిలో చేరిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ ఆరోగ్యం సంతృప్తి కరంగానే వుందని ఆస్పత్రి అధికార్లు తెలిపారు.

అయితే మరో మూడు వారాల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు కోరినట్లు తెలిపారు.

నూతనపార్టీలోసర్వోదయ కార్యకర్తలు: బి.కె.డి.ప్రధానకార్యదర్శి శ్రీ సింగ్ ప్రకటన

విజయవాడ, నవంబరు 5

జనసంఘ్, పాతకాంగ్రెసు, సోషలిస్టు పార్టీ, బి.కె.డి.ల కలయికతో త్వరలో ఏర్పడనున్న నూతన పార్టీ విదేశాంగ విధానంగూర్చి యోచించటం లేదని భారతీయ క్రాంతిదళ్ప్రధాన కార్యదర్శి శ్రీ భాను ప్రతాప్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

నేటి రాత్రి శ్రీ సింగ్ కొంతమంది పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ తమ నూతన పార్టీ ఆశయాలను, కార్యక్రమాలనిగూర్చి వివరించారు.

తమ నూతన పార్టీ ప్రస్తుతం కేవలం ఆంతరంగిక సమస్యలను గూర్చి యోచిస్తున్నదని అయన ప్రకటించారు. నూతన పార్టీ ఏర్పరిచే లక్ష్యానికి తాము చేరువలో నున్నామన్నారు. ఈ మాసాంతానికి తమ పార్టీ ఏర్పడగలదన్నారు.

ఇంతవరకు పారిశ్రామిక రంగానికిఇచ్చే ప్రాధాన్యతను వ్యవసాయ రంగానికి తమ పార్టీ యిస్తుందని, తమ పార్టీ విధానంగా చెప్పారు. ప్రభుత్వరంగం విస్తరించాలని తమ పార్టీ కోరుకోవడం లేదని అయన అన్నారు.

నూతన పార్టీకి "ఇండియన్ డెమొక్రటిక్ కాంగ్రెస్"అన్న పేరు వుంచగలదని అన్నారు.

కొంతమంది ప్రముఖ వ్యక్తులు, సర్వోదయ కార్యకర్తలుకూడ తమ పార్టీలో చేరనున్నట్లు అయన ప్రకటించారు. అకాలిదళ్ కూడా చేరగలదన్నారు. పాత కాంగ్రెసు వున్నందువలన డి. యం. కె. ఎంతవరకు చేరగలదో సందేహిస్తున్నామన్నారు.

"పౌర హక్కుల"కు సంబంధించి మార్క్సిస్టుపార్టీ సహకరించగలదని తాము భావిస్తున్నామన్నారు.

నాయకత్వ సమస్య

నూతన పార్టీకి ఏ పరు నాయకులుగా వుండగలరని ప్రశ్నించగా "ఈ దశలో చెప్పడం కష్టం" అని అయన ప్రకటించారు.

రైతుసమాఖ్యలో

శ్రీ సింగ్ నేడిక్కడ "రైతుసమాఖ్య" నిర్వహించిన ధాన్యం వుత్పత్తిదారుల సభలో ప్రసంగించారు.

భారతీయ లోక్‌దళ్ పార్టీ కార్యకర్తల సమావేశం నేటి మధ్యాహ్నం ప్రసంగించారు. ఆ సభలో శ్రీ యలమంచిలి శివాజీ స్వాగతంచెప్పారు. నేటి రాత్రి శ్రీ సింగ్ హైద్రాబాద్ వెళ్ళారు.

నోటీసు

1961 ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల చట్టం క్రింద 1956 భారత కంపెనీల చట్టం 25 వ సెక్షన్ ప్రకారము, యీ దిగువ పేర్కొన్న వ్యక్తులు ప్రెసిడెంట్లుగా మరియు చీఫ్ ప్రమోటర్లుగా తమ పేర్ల కెదురుగా పేర్కొన్నఅసోసియేషన్లను పరిమితి లయబిలిటీలో పేరుకు చివర "లిమిటెడ్" "ప్రయివేట్ లిమిటెడ్" పదములు లేకుండా రిజిస్టర్ చేసేందుకు లైసెన్సులకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల రిజిస్ట్రారు-హైదరాబాదు వారిద్వారా దరఖాస్తులు పెట్టుకున్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పుట,సాంఘిక సేవచేయుట, సమానావకాశ కల్పన ద్వారా సర్వోదయ సమాజ స్థాపనకు పాటుపడుట, సదరు సంస్థల ప్రధానాశయములు. వాటి మెమొరాండం, మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ అయా సంస్థలలో యీ దిగువ చిరునామాలలో చూసుకోవచ్చును. పై దరఖాస్తుల విషయంలో ఆక్షేపణలున్న వ్యక్తులు, కంపెనీలు, అసోసియేషన్లు తమ ఆక్షేపణలను నేటినుండి 30 రోజులలోగా హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పరిశ్రమలశాఖ డిప్యూటీ కార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారు 4-1-358హుసేనీ అలం, హైద్రాబాద్-1 లకు విడివిడి లేఖల ద్వారా తెలుపుకొనవలయును.

ఎ. మోహన్‌రెడ్డి, చీఫ్ ప్రమోటర్ మరియు ప్రెసిడెంట్, రేణిమాకులపల్లి విలేజ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, రేణిమాకులపల్లి పోస్ట్, మదనపల్లి తాలూకా, చిత్తూరు జిల్లా.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరు

కోస్తాంధ్ర ప్రణాళిక, అభివృద్ధి కమిటీ అసంతృప్తి

హైద్రాబాద్, నవంబరు 5

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల కోస్తాంధ్రజిల్లాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ అసంతృప్తిని వ్యక్తంచేసింది.

గత నెల 27 న ఇక్కడ జరిగిన కమిటీ సమావేశానికి కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి బి. జయప్రద అధ్యక్షత వహించారు. సమావేశానికి కోస్తాజిల్లాల కలెక్టర్లు, అసిస్టెంట్ స



ఒంగోలులో రాష్ట్ర అవతరణోత్సవాలను ప్రారంభించిన ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ కె. స్వామినాథన్

రాష్ట్రావతరణోత్సవాలు

(4 వ పేజీ తరువాయి)

తాలూకా లక్ష్మణేశ్వరం గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవం సందర్భంగా గ్రామాధికారి శ్రీ ఎం. నాగభూషణం పతాకావిష్కరణ చేశారు.

గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లింగం సత్యనారాయణమూర్తి, యు.పి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.ఆర్. కె. శర్మ, ప్రసంగించారు. వి. డి. ఓ. శ్రీ కె. సుబ్బారావు వందనసమర్పణగావించారు.

పెద్దాపురంలో

ఆంధ్రరాష్ట్ర అవతరణ వార్షికోత్సవాల సందర్భంగా పెద్దాపురం పంచాయతీ నమితి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మొదటి రోజున సమితి వి. డి. ఓ. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి సమితి ఆఫీసుపై జాతీయజండా ఎగురవేశారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతను అగ్రికల్చరల్ డి మా సు స్ట్రే ట ర్ వివరించారు.

పెద్దాపురం మున్సిపల్ ఆఫీసుపై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు, జాతీయజండా ఎగురవేశారు.

సభకు శ్రీ చల్లా రామారావు మాజీ మున్సిపల్ వైస్ ఛాన్సలర్ అధ్యక్షత వహించారు. శ్రీ బచ్చు మోహనరావు హాజరైనారు.

స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎం. సాంబశివరావు స్వాగతం పలికారు.

పెద్దాపురం డిప్యూటీ కలక్టరు, శ్రీ ఎం. శ్రీరామమూర్తి వారి కార్యాలయంలో జండా ఎగురవేసి, రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతను వివరించారు.

సామర్లకోటలో

సామర్లకోట పురపాలక సంఘంవారు ఆంధ్రరాష్ట్ర అవతరణ వార్షికోత్సవాల సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆ సందర్భంలో గాంధీపార్కులో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పుంతపల్లి నారాయణమూర్తి జండా ఎగురవేసినారు.

శ్రీ నారాయణమూర్తి హర్షధ్వానాల మధ్య అభివృద్ధి నిరోధకులు శత్రువులను వివరించారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని చెప్పారు. స్పెషల్ ఆఫీసరు శ్రీ సుబ్రమణ్యం స్వాగతం చెప్పారు. సభలో శ్రీ గోలి సత్యనారాయణ, శ్రీ బత్తుల జాతీయాలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల సమితిలో

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్విదశ వార్షికోత్సవం నెల్లిమర్ల సమితిలో వైభవంగా జరుపబడింది. సమితి ఆఫీసులో సమితి మాజీ అధ్యక్షులు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. స్కౌట్సు, మరియు గైడ్సు వారిచే ర్యాలీ జరుపబడింది. సమితి ఆఫీసు మీటింగు హాలులో మీటింగు జరిగింది. సభకు వాసన సభ్యుడు శ్రీ పి. సాంబశివరాజు అధ్యక్షత వహించారి. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు. శ్రీమతి జి. కమలాదేవి, మాజీ అధ్యక్షులు డి. ఎస్. వి. పి. రామరాజు, తాలూకా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ దారా బాబూరావు ఆంధ్రప్రదేశ్ అవతరణ నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమములను వివరించి, దేశ అభివృద్ధి ప్రగతికి ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమమును బలపరచవలసినదిగా కోరారు. జమరావుపేట గ్రామంలో పంచాయతీ భవనమునకు ప్రారంభోత్సవం చేశారు. నాయంపాలెం నెల్లిమర్లలో బహిరంగ సభ జరిగింది. రాత్రి తాలూకా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసువారిచే అభివృద్ధి కార్యక్రమాలు చూపించే ఫిల్ము ప్రదర్శన యివ్వబడింది.

తుమ్మపాలలో

ప్రకాశంజిల్లా దుమ్మపాలలో ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భంగా పంచాయితీ సమితి కార్యాలయంలో దళిత కానసభ్యులు శ్రీ దిరిశం రాజగోపాలరెడ్డి అధ్యక్షతన సభజరిగింది.

దుమ్మపాలసమితి వి.డి.ఓ. శ్రీ ఓ. కోటేశ్వరరావు, ఇన్. కోటిరెడ్డి, డాక్టరు భాస్కరరావు ప్రభృతులు ఉపన్యసించారు. దర్శి తాలూకా పౌర సంబంధాధికారి శ్రీ పి. బలరామయ్య వందన సమర్పణ చేశారు.

అద్దంకి తాలూకాలో

రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా అద్దంకి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీ పొట్టిపాటి పెద్దహనుమయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తాలూకాఫీసులో జాతీయ పతాకాలు ఎగురవేశారు.

సర్పంచ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కొత్తపాలెం వి.డి.ఓ. శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ కొత్తపాలెం రంగనాయకులు, శ్రీ లోకపాటి కోటేశ్వరరావు, శ్రీ తన్నీరు వెంకటేశ్వర్లు, శ్రీ దేవసహాయం ప్రభృతులు ప్రసంగించారు.

షెడ్యూలు తెగలకు చెందిన 15 మంది స్వాతంత్ర్య సమరయోధులు వారికి స్వాతంత్ర్య సమరయోధుల పింఛనుదారులు వారికి పట్టాలను తహసిల్దార్ శ్రీ టి. మూర్తి పంపిణీ చేశారు. మరో 18 ఇళ్ల స్థలాల పట్టాలను కూడా పంపిణీ చేశారు.

ఉదయగిరిలో

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరుజిల్లా ఉదయగిరి పంచాయతీ సమితి కార్యాలయంలో జాతీయపతాకాన్ని శ్రీ పి. వెంకు రామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తహసిల్దార్ శ్రీ కె. వెంకటేశ్వరరావు, వి. డి. ఓ. శ్రీ పి. బాలకృష్ణారెడ్డి ప్రసంగించారు.

అనంతరం జూనియర్ కళాశాలలో జరిగిన సభకు ప్రిన్సిపాల్ శ్రీ యు. పి. కృష్ణారావు అధ్యక్షతవహించారు. శ్రీ ఎస్. ఆర్. అబ్దుల్ ఖాదర్ ప్రసంగించారు.

ఘట్‌కేసర్‌లో

హైదరాబాద్‌జిల్లా ఘట్‌కేసర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హెడ్ మాష్టర్ శ్రీ వి. శ్రీధర్ పతాకావిష్కరణ చేశారు.

శ్రీయుతులు రామమూర్తి, సర్వింగరావు, చౌదరి, సి. సంజీవయ్య, ఉపేంద్ర్, జగన్నాథాచారి, అమ్మన్న ప్రసంగించారు.

కొత్తగూడెంలో

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం పంచాయితీ సమితి కార్యాలయంపై జాతీయ పతాకమును పంచాయితీల విస్తరణాధికారి శ్రీ కె. బాపయ్య ఎగురవేశారు. అనంతరం 20 రోజులు జరుపబడే ఉత్సవాలసందర్భంగా అయన ప్రారంభోత్సవం చేశారు. సమితి వ్యవసాయ విస్తరణాధికారి సమావేశానికి అధ్యక్షత వహించారు.

విద్యా విస్తరణాధికారి శ్రీ రంగారావు, శ్రీ సంజీవ విస్తరణాధికారి శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక శ్రీ రామచంద్ర ఉన్నత పాఠశాలలో రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. లక్ష్మణరావు అధ్యక్షతవహించారు.

రాజ్యాంగ సవరణపై నెల్లూరులో గోష్ఠి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన

నెల్లూరు, నవంబరు 5

సమాజంలోమారుతున్న సాంఘిక, ఆర్థిక రాజకీయ మార్పులకు అనుగుణంగా రాజ్యాంగానికి సవరణలు చేసే అధికారం పార్లమెంట్‌కు వుండాలనడం సరైనదేనన్న అభిప్రాయాన్ని 44 వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నెల్లూరు లయన్స్‌క్లబ్ యిటీవల ఏర్పాటుచేసిన గోష్ఠిలో వాగ్రూపాన వక్తలలో అభ్యర్థులు వెలిబుచ్చారు.

గోష్ఠికి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

శాసన మండలిసభ్యులు శ్రీ అనం సంజీవ రెడ్డి ప్రసంగిస్తూ ఈ రాజ్యాంగ సవరణలు ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణం అమోదించవలసిన అవసరం వుందన్నారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ప్రసంగిస్తూ ప్రపంచంలో ఆర్థిక సాంఘిక మార్పులకై జాతీయ విముక్తి ఉద్యమాలు ఉప్పెనలా పెల్లుబుతున్న ఈ పరిస్థితులో మన రాజ్యాంగం ఉపక్రమణికలో సోషలిజం, సెక్యులరిజం పదాలను చేర్చాలన్న నిర్ణయానికి అత్యంత ప్రాధాన్యత వుందన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నంచేయడానికి అధ్యక్ష తరహా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అనేక శక్తులు జట్టులు చేస్తున్నాయని, రాజ్యాంగానికి సవరణలు చేసే అధికారం ప్రస్తుత పార్లమెంటుకు లేదనడం ఈ జట్టులలో భాగమే నన్నారు.

శ్రీ పి. వి. రమణారెడ్డి (అడ్వకేట్) ప్రసంగిస్తూ జాతీయ సాంఘిక-ఆర్థికమార్పులకై కొట్లాడుతుంటే పార్లమెంట్‌కు ఉన్న అధికారం వుండాలన్నారు.

శ్రీ ఎస్. పి. ఆర్. విఠల్‌రావు (అడ్వకేట్) ప్రసంగిస్తూ ట్రిబ్యునల్స్‌పై ప్రభుత్వ అధిపత్యం లేకుండా స్వయం ప్రతిపత్తి కలిగి వుండాలని సూచించారు.

యం. సుందరాచారి (అడ్వకేట్), శ్రీ వి. అనంతరామయ్య (అడ్వకేట్) ప్రసంగిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును ఎన్నికం అనంతరం వచ్చే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

డాక్టర్ పి. మధుసూదనరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. వి. సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు. దర్శల్లో పాల్గొన్నవారికి లయన్స్ క్లబ్ మెమెంటోలు బహూకరించింది. (వి. వి.)

ప్రజల ప్రాథమిక అవసరాలకు శాస్త్ర సాంకేతిక వనరులు

డాక్టర్ భగవంతం ఉద్ఘాటన

బెంగుళూరు, నవంబరు 5

ప్రజల ప్రాథమిక అవసరాలను రేపోదుట వర్ధమాన దేశాలలోని విధాన కర్తలు శాస్త్ర సాంకేతిక వనరులలో ఎక్కువ భాగాన్ని కేటాయించాలని వర్ధమాన దేశాలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన కమిటీ అధ్యక్షులు డాక్టరు ఎస్. భగవంతం నిన్న యిక్కడ చెప్పారు.

మూడు రోజుల సింపోజియం, శాస్త్రం మానవాభివృద్ధికై పర్యావరణ కేంద్రరక్షణ మంత్రిత్వశాఖలో మాజీ సలహాదారు అయిన డాక్టర్ భగవంతం ప్రారంభించారు.

ప్రజలలో ఎక్కువ భాగం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని వారికి మంచినీరు, జీవించడానికి కనీస ఆహారం, నివశించడానికి యిల్లు, శానిటేషన్ సౌకర్యాలు లేవని, దేశ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలలో ఎక్కువ భాగాన్ని అత్యంత జాగ్రత్తగా వ్రణాశిబద్ధంగా వినియోగించకపోయినట్లయితే ఈ సమస్యల పరిష్కారం క్లిష్టతరమవుతుందని ఆయన చెప్పారు.

ఇటువంటి సమస్యలే అనేక వర్ధమాన దేశాలలో వున్నాయని ఆయన అన్నారు.

వర్ధమాన దేశాలలో పర్యావరణ మధ్య తలసరి ఆదాయం, అక్షరాస్యత, వనరులలో అనేకవ్యత్యాసాలున్నాయని, ఈ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి పిడికిలి, ఉమ్మడి పరిష్కార మార్గం అవసరమని చెప్పారు. ఈ దేశాలలో సాంస్కృతి సాంప్రదాయాలు, రాజకీయ పూర్వాపరాలు, సామాజిక దృక్పథాలవల్ల ఈ అసమానతలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు.

దేశ పురోగతికి శాస్త్ర సాంకేతిక విప్లవాలు అత్యంత ముఖ్యమైన సాధనాలు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఏ విధమైన జీవితాన్ని గడుపుతున్నారు. వారి జీవన స్థితిగతులను మెరుగు పరచేందుకు శాస్త్రం ఏమి చేయగలదు అన్న విషయాన్ని శాస్త్రజ్ఞులు, సాంకేతిక శాస్త్రవేత్తలకు విస్తృతంగా తెలియచెప్పాలి అని శ్రీ భగవంతం చెప్పారు.

ఇక్కడ ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతున్న ఈ సింపోజియం దేశం నలుమూలలనుండి 60 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

కడప జిల్లా సన్నకారు రైతుల సంఘం ఎన్నిక

కడప, నవంబరు 5

కడపజిల్లా కాంగ్రెస్ అధ్యర్యంలో ఆంధ్రప్రదేశ్ సన్నకారు రైతుల సంఘం సమావేశం ఇటీవల జరిగింది.

వ్యవధాని 20 అంశాల కార్యక్రమంలో సహకరించుటకు నిర్ణయం తీసుకొన్నారు.

జిల్లాలో సన్నకారు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి సలుపుటకు జిల్లాస్థాయి ఉపసంఘాన్ని ఎన్నిక చేశారు.

ఈ సంఘంలో జిల్లా కాంగ్రెస్ హాజీ అధ్యక్షులు శ్రీ రాపల్ మునిరెడ్డి, శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ వై. భాస్కరరెడ్డి, శ్రీ ఎస్. ఖానింసాహెబ్, శ్రీ బంగోలు కొండయ్య రెవరెండ్ పాకర్ అంగ్లస్, శ్రీ పాలా వెంకటసుబ్బయ్య సభ్యులుగా వున్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

మాచెర్ల, నవంబరు 5

మాచెర్ల పి. డబ్ల్యు. కాలనీలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో శ్రీ బుటసీరాం అనే 25 సంవత్సరాల యువకుడు అక్టోబర్ 27 న మృతిచెందాడు.

డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మాచెర్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. సాంబశివరావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

దుర్భిక్ష ప్రాంతాల్లో ఉపాధి కల్పనా పథకాలు : ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, నవంబరు 5

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలలో ఉపాధి కల్పనకు పునరుద్ధరించే పథకాలను రూపొందించాలని. ప్రాథమిక అధికారులు ఉత్పత్తికి వినియోగపడే పథకాలు పాడి పశువులు, గొర్రెలు అందజేయడం, భూసారపరిరక్షణ (కరకట్టలు చేయడం) మెట్టభూముల వ్యవసాయం, చిన్న, మధ్యతరహా రైతులకు రుణాలు యివ్వడము లాంటి వాటిపై కేంద్రీకరించాలని ముఖ్యమంత్రి శ్రీ బెంగళరావు ఈనెల మూడో తేదీన సచివాలయంలో జరిగిన దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి సమన్వయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

5 జిల్లాలకు కేటాయించిన రు. 34.40 కోట్లలో 1976-77 ఆర్థిక సంవత్సరం అంతానికి కనీసం రు. 12 కోట్లు ఖర్చు చేయాలని, ఇందుకు సమగ్ర విధానం, కార్యక్రమాలు రూపొందించాల్సి వుందని అన్నారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి కార్యదర్శితో వారు పర్యటించాలని కోరారు.

పట్టు పరిశ్రమ విషయం ప్రస్తావించి ఈ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని అన్నారు.

పశు సంవర్ధక పథకాల విషయం ప్రస్తావించి మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించాలని, చిత్తూరు జిల్లా, ఇతర ప్రదేశాలలో పాల పరిశ్రమను అభివృద్ధి పరచాలని కోరారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలను సమీక్షిస్తూ నల్లగొండజిల్లాలోని దేవరకొండ తాలూకాలో నాగార్జున సాగర్ మిగులు నీటిని వినియోగించుకోవడానికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి దాదాపు 15 వేల ఎకరాలను సాగుచేయ వచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ముఖ్యంగా వ్యవసాయ రంగాలలో ఉద్దేశించినవి. అనంతపురం, కడప, కర్నూలు చిత్తూరు, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలలోని ఈ ప్రత్యేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. గత సెప్టెంబరు వరకు ఈ జిల్లాలో ఈ కార్యక్రమాలకు రు. 25 లక్షల వ్యయం అయినాయి.

నిన్న జరిగిన సమన్వయ సంఘం సమావేశానికి వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులు, ప్రాజెక్టు అధికారులు వివిధశాఖల ప్రధానాధికారులు హాజరైనారు.

పశువుల దానాల ఎగుమతి నిషేధఆవశ్యకత

శ్రీ సి. కృష్ణారావు ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబర్ 5

వేరుశనగపండ్లు, నూనెతీసిన తౌడు లాంటి పశువుల దానాలను ఎగుమతి చేయడాన్ని నిషేధించాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి. కృష్ణారావు నొక్కి చెప్పారు.

మహత్మ్యత్రిలో పశువుల మేత పాత్రపై రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన శిక్షణకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

పశువుల మేత ఉత్పత్తిదారుల అసోసియేషన్, రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ కాలేజీ సంయుక్తంగా దీనిని ఏర్పాటు చేశాయి.

అసోసియేషన్ గౌరవ కార్యదర్శి డాక్టర్ యస్. శతపతి అధ్యక్షత వహించారు.

అంతకుముందు డాక్టర్ సి. వి. రెడ్డి సభికులకు స్వాగతం పలికారు.

డాక్టర్ షేక్ ఇమామ్ వందన సమర్పణ చేశారు.

క్రీడావని

ఓపెన్ ఈవెంటు తొలి రౌండులో భారత్‌కు రెండు విజయాలు

హైదరాబాదు, నవంబరు 4

ఇక్కడ జరుగుతున్న నాల్గవ ఆసియా బాడ్మింటన్ కాన్ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్పు పోటీల్లో మొదటి రౌండు ఓపెన్ ఈవెంట్సులో పురుషుల సింగిల్స్‌లో భారత క్రికెటరైన శ్రీ డి. అహుజా కొరియాకు చెందిన లీ ఒకే యున్‌పై గెలుపొందాడు.

అలాగే చైనాకు చెందిన లుయాన్‌చిన్ శ్రీలంక అభ్యర్థి అరియానంద పైన, థాయిలాండ్‌కు చెందిన సురపాన్ సుహరిత్ దామ్‌రాంగ్, సింగపూర్ అభ్యర్థి మహమ్మద్ బేకర్‌పైన విజయం సాధించారు.

బర్మా అభ్యర్థి కోయింట్ నేపాల్ అభ్యర్థి కె.బి. ఏంగను ఓడించారు.

హాంకాంగ్ అభ్యర్థి యంగ్ మిబూలి యాంగ్ పాకిస్తాన్ అభ్యర్థి షెహనన్, జపాన్ అభ్యర్థి మికియొఒకాకి, పాక్ అభ్యర్థి లారి ఖవదూక్‌లపై గెలుపొందారు.

శ్రీ పి. చెంగప్ప (భారత్) ఉదన్ లంగ్ పెచారపోర్న్‌పై అర్. బి. బిష్టా (నేపాల్) బి. గుణవర్దన్ (శ్రీలంక), జేమ్స్ సెల్వరాజ్ (మలేషియా) ఇక్బాల్ జావిద్ (పాక్) లిమ్‌చెంగహ (మలేసియా), నయిద్ సయ్యా (ఇరాన్)లపై గెలుపొందారు.

జూనియర్ బాలికల పోటీలో రీటా అధికారి (నేపాల్), ఇవాన్ (ఇండోనేషియా), హోప్‌సన్ నీయన్, ఎం. కేల్కర్ (భారత్) పైన అగుస్తిన (ఇండోనేషియా) పి. కోహ్లా (భారత్) లపైన గెలుపొందారు.

ఎయిర్‌ఫోర్సు జట్టుపై దక్షిణమండలం గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 4

ఢిల్లీలో దక్షిణ మండలం జట్టుకు ఇండియన్ ఎయిర్‌ఫోర్సు జట్టుకు మధ్య జరిగిన ఇంటర్ సర్వీసెస్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో ఎయిర్‌ఫోర్సు జట్టును 6 వికెట్ల అధిక్యతతో ఓడించింది.

ఫుట్‌బాల్ పోటీల్లో దక్షిణ రైల్వేజట్టు గెలుపు

ధన్‌బాద్, నవంబర్ 4

ఇక్కడ జరుగుతున్న ఇంటర్ రైల్వే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొదటి రౌండ్ మ్యాచ్‌లో దక్షిణ మండలం రైల్వే జట్టు పశ్చిమ రైల్వే జట్టును 2.1 స్కోరుతో ఓడించింది.

పూనా, నవంబరు 4

ఇక్కడ క్రీడల శిక్షణా స్టేడియంలో జరుగుతున్న 30 వ సీనియర్ మహిళల నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో హిమాచల్ ప్రదేశ్ జట్టును మహారాష్ట్రజట్టు ఓడించింది.

రేడియో

ఆదివారం నవంబరు 7

శక 1898 కార్తీక 16

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 సుభాషితాలు, 6.45 పొలం పనులు, 6.50 వ్యాఖ్య, 7.15 జానపదగేయాలు, 7.30 స్తుతిమాల, 7.45 చిత్రసీమ దివ్యం, దాండియాలు, రైతు కుటుంబం, బంగారు గాజులు, మా నాన్న నిర్దోషి, 8.25 కాంతికిరణాలు, 8.30 ఎం. యస్. బాలసుబ్రహ్మణ్యశర్మ: గానం, మారెళ్ళ కేశవరావు: వయొలిన్, మదురై టి. శ్రీనివాసన్ మృదంగం, 9.30 సరగవాణి, 9.45 ఈ బూసపుపాట, 9.50 చిత్రసీమ మాయా మచ్చీంద్ర, కర్ణ, సీతారామ కల్యాణం, 10.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రసారము II

12.05 మూర్తి ఇందిర: గానం, 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రసీమ ముత్యాలముగ్గు, ధాన్యాదిదేవి, రామయ తండ్రి, అదృష్టవంతులు, దసరాబుల్లోడు, అమాయకురాలు, 1.30 రంగవల్లి నా జీవితంలో రెండు క్షణాలు-పరిసంగం, కవిత, 2.10 బాలసోదరి బుద్ధిని తాతకథ, నాటిక, 3.00 ఈ కాలపుపిల్లలు సంక్షిప్త శబ్దచిత్రం 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 లలిత సంగీతం బాలమురళీకృష్ణ, 5.45 మూర్తి ఇందిర: గానం, 6.35 గ్రామసీమలు పి. వాడయ్య బృందంచే బుర్రకథ, 7.15 ఇల్లు-వాకిలి కర్షక సదస్సు-తాని నిర్వహణ: కె. వి యస్. రావు, 7.45 ఈనాటి విషయం, 8.00 మీరు కోరిన పాటలు, 8.30 పరిసంగం, 9.30 కీలక వధ. డి. జ్యోతిర్మయాంబ భాగవతారిణిచే హరికథ 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తిగీతం: 6.15 భక్తిరంజని: 6.50 పొలం పనులు, 7.15 జానపద గేయాలు. 7.45 ఒక్కొక్కమెట్టు కంచే చేసుపేస్తే-నాటిక రచన: సంధూరి సుబ్బారావు, 8.30 పొన్నూరిల్లు తెలుగు తెలుసుకోండి, డి. చిన్నికృష్ణశర్మ పద్యం పదవటం ఎలాగ పువ్వాడ శేషగిరిరావు ప్రసంగం, 9.10 రాజేశ్వరీ పద్మనాభన్: వీణ, దండమూడి రామమోహనరావు: మృదంగం, 10.10 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రతరంగిణి, 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రతరంగిణి; 1.30 రంగవల్లి, 2.10 ఎమ్. జోబులాంబ గానం, ఎన్. సి. హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్, పదలవాడ కృష్ణమూర్తి మృదంగం, 3.00 ఈ కాలపు పిల్లలు సంక్షిప్త శబ్ద చిత్రం, 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సిద్ధేశ్వరీదేవి: గానం 5.45 హిందీ పాఠం, 6.05 పొన్నూ-పొగడకొండముది దుక్కిమీటి కథానిక, 6.30 యువవాణి యశోదకృష్ణ - సినిమా నుండి ఒక ఘట్టం, ఎన్. పి. గిరిజ: వయొలిన్ హాస్య రూపకం, 7.15 సంపత్తీమలు-రూపకం. 8.15 చైతన్య రథం, 8.30 వాద్యబృందం 9.15 భారత భారతి: వందేమాతరం ఇంకించండర్రోయి : స్వాతిశ్రీ పరిసంగం, 9.30 హరికథ 10.30 ప్రసార సమాప్తి,

UPSC Advt. No: 45

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. Seventeen Homoeopathic Physicians, CGHS, Dte Genl of Health Services *(Posts temp, likely to continue indef) (4 posts resvd for SC & 1 for ST).* Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 35 yrs. EQ: (i) B.M.S. (Homoeo), D.H.M., D.H.S., D.M.S. (Homoeo), B.M.B.S. or M.H.M.S. or eqv Dip (4 yrs course) or G.H.M.S. Deg (Agra) or eqv. (ii) 5 yrs of Homoeopathic practice pret in a recog hospital or a dispensary.
2. Ten Programme Asstts/Console Operators, Computer Centre, Planning Min. *(Posts temp & are sanctioned on yr to yr basis) (1 post exclusively resvd for SC & 4 for ST, failing for SC).* Pay: Rs. 550-25-750-EB-30-900 (Revised). Age: Not exceeding 30 yrs. EQ: (i) Master's Deg in Statistics or Maths/Operational Res/Economics/Commerce (with Statistics/Trg in Statistics) or eqv. Or Deg with Maths or Statistics or Economics as a subject plus a recog Dip obtained after 2 yrs post-grad trg in Statistics. (ii) 2 yrs exp of statistical work involving collection, compilation & interpretation of statistical data or 1 yr exp in electronic data processing. *Note:* Candidates who have already applied in response to item No. 10 of Commission's Advt No. 37 published on 11.9.1976 need not apply again.
3. One Law Offcr (Fertilizer), Agri & Irrig Min. *(Post temp, likely to continue).* Pay: 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 35 yrs. EQ: Deg in Law or eqv. 3 yrs purchase/sale exp in Govt or semi-Govt or in a well-established commrcl orgn with knowledge of Sales Tax Acts & Rules in their application to the purchase/sale of stores.
4. Four Civilian Asstt Security Offcrs, Army Ordnance Corps, Def Min. *(Posts pmt, apptt on temp basis) (1 post each resvd for SC & ST).* Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 35 yrs. EQ: Deg or eqv. 5 yrs exp of security/fire fighting duties.
5. One Associate Professor of Endocrinology & Metabolism, J.I.P.M.E.R., Pondicherry, Health & F.P. Min. *(Post temp, likely to continue indef).* Pay: Rs. 1100-50-1500-EB-60-1800 plus Spl Pay of Rs. 200 p.m. & NPA at the following rates: 1-3 stages Rs. 300, 4-6 stages Rs. 350, 7-9 stages Rs. 400, 10-12 stages Rs. 450, 13-14 stages Rs. 500 p.m. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad deg qual in Endocrinology e.g. DM (Endocrinology), MD/MRCP in Medicine or eqv qual with 2 yrs spl trg in Endocrinology. (iii) 5 yrs exp as Reader/Asstt Professor in Endocrinology & Metabolism in a medical college/teaching instn after the requisite post-grad quals. *Note:* Candidates who have already applied in response to item No. 16 of Commission's Advt No. 39 published on 25.9.1976 need not apply again.
6. Sixty Tech Asstts (Genl Duty), Joint Cipher Bureau, Def Min. *(38 posts pmt, apptt on temp basis & 22 posts temp, likely to continue indef) (10 pmt & 2 temp posts resvd for SC) (9 pmt & 2 temp posts resvd for ST).* Pay: Rs. 425-15-500-EB-15-560-20-700-EB-25-800. Age: Not exceeding 25 yrs. EQ: Master's Deg in Maths/Statistics or eqv.
7. One Surgeon, Dte of Health Services, Panaji, Govt of Goa, Daman & Diu *(Post temp, likely to continue & be made pmt eventually).* Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad qual in the concerned speciality. (iii) 3 yrs work connected with Surgery for post-grad Deg holders & 5 yrs work connected with Surgery for post-grad Dip holders.
8. One Lecturer in Paediatrics (Post-Partum Programme), Lady Hardinge Medical College & Hospital, New Delhi, Health & F.P. Min. *(Post pmt, apptt on temp basis).* Pay: Rs. 1100-50-1500-EB-60-1800 plus NPA at the following rates: 1-3 stages Rs. 300, 4-6 stages Rs. 350, 7-9 stages Rs. 400, 10-12 stages Rs. 450, 13-14 stages Rs. 500 p.m. Age: Not exceeding 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad deg in Paediatrics of M.D., M.R.C.P., F.R.C.P. (Canada) or eqv. (iii) 3 yrs exp as Registrar/Tutor/Demonstrator in the concerned speciality in a medical college/teaching instn.
9. One Asstt Professor of Thoracic Surgery, J.I.P.M.E.R., Pondicherry, Health & F.P. Min. *(Post temp, likely to continue indef).* Pay & Age: Same as in item 8 above. EQ: (i) A recog medical qual. (ii) M.Ch. (Thoracic Surgery)/Speciality Board of Thoracic Surgery (USA)/M.S./F.R.C.S. in Surgery with 2 yrs special trg in Thoracic Surgery. (iii) 3 yrs exp as a Lecturer or in an eqv teaching post in a medical college/teaching instn after the requisite post-grad quals.
10. Twelve Whole-Time Lady Medical Officers (Family Planning), Def Min. *(Posts temp, likely to continue indef) (2 posts resvd for SC & 1 for ST).* Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200 (for Graduates) and Rs. 650-30-740-35-880-E

పెక్కు కేంద్రాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు : ఏలూరు, తణుకు పట్టణాలలో గొప్ప ప్రజా ప్రదర్శనలు

ఏలూరు, నవంబరు 1

పశ్చిమ గోదావరి జిల్లా విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల పిలుపు మేరకు ఏలూరు పట్టణ విద్యార్థి, యువజన సమాఖ్యలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ అవతరణదినోత్సవాలను నిర్వహించారు.

నవంబరు 1 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు పై. యం. హెచ్. ఎ. హాలు నుండి సుమారు 800 మంది విద్యార్థి, యువజనులు ఆంధ్రప్రదేశ్ సమైక్యత పరిరక్షణలని విశ్వవిద్యాలయ సమస్య పరిష్కరించాలని, రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయాలని, నినాదాలిస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన జరిపారు.

తాలూకా పట్టణ విద్యార్థి యువజనసంఘాల శ్రీయుతులు యం. ఎ. సుబ్బారావు, బళ్ళ కనకదుర్గారావు. టి. వెంకటేశ్వరరావు కనకం రామమోహన్‌రావు, యస్. గిరిధర్ కుమార్‌లు నాయకత్వం వహించారు.

అనంతరం పై. యం. హెచ్. ఎ. హాలులో జరిగిన బహిరంగసభకు పట్టణంలోని విద్యార్థులు యువకులు దాదాపు 1500 మంది హాజరయ్యారు.

ఈ ఉత్సవాల సన్నాహక సంఘ అధ్యక్షులు శ్రీ హరగోపాల్‌లునాని సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ బి. స్టాలిన్‌బాబు ప్రసంగిస్తూ అనేక పోరాటాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందనీ, యీ రాష్ట్రాన్ని ముక్కచెక్కలు చెయ్యాలని ఛాందసశక్తులు వర్గాలు కుట్రపన్నుతున్నాయని దాని నివ్వనహానంగా రెండు చోట్లు పుట్టుకలు జరిగి ఆ కాలంలో మన రాష్ట్రం పురోభివృద్ధి స్తంభించిందనీ,నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, రాష్ట్ర పారిశ్రామికీకరణకూ, సమగ్ర అభివృద్ధికి యువతరం సమైక్యంగా పోరాడాలని రాష్ట్ర సమైక్యతను కంటికాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. జనార్దనరావు ప్రసంగిస్తూ యువతల్లో వున్న పుత్సాహాన్ని సక్రమ పద్ధతిలో నడిపినట్లయితే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ మడక అప్పలస్వామి ప్రసంగిస్తూ కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు సమైక్యతావాదుల కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ సమైక్యత నిలబెట్టుకోగల్గామని, యీ రాష్ట్ర పురోభివృద్ధికి అంతా కలసి కృషి చెయ్యాలని అన్నారు.

జిల్లా ఇన్కమ్ అధ్యక్షులు శ్రీ డా॥ వి. పరాత్పరరావు కార్యదర్శి శ్రీ పి. హెచ్.వి. సోమయాజులు, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా అక్టోబరు 30, 31 తేదీలలో నిర్వహించిన బాడ్ మింటన్, రింగ్‌టెన్నిస్, స్లో సైకిల్‌రేస్, వ్యాసరచన, ఉపన్యాసంపాటల పోటీలలో దాదాపు 200 మంది పాల్గొన్నారు. వీటిలో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. జనార్దనరావు బహుమతి ప్రదానంచేశారు.

ఈ ఆటలు నిర్వహించిన వారిని శ్రీ ఆర్ టి. నాయుడు సన్మానించారు.

పట్టణ ప్రజానాట్యమండలివారు ప్రేక్షకులను ఉర్రూతలూగించే పాటలు పాడారు. పదానంతరం వంగాయగూడెం ఆంధ్ర ఎలిమెంటరీ స్కూలు పిల్లలు "జనగ్రేణి కదిరిందిరా" నృత్యరూపకం ప్రదర్శించి ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశారు. శ్రీ ఎ. ధాన్కుర్రావు, శ్రీ కాళ్ళ సత్యనారాయణ వీటికి నేతృత్వం వహించారు.

తర్వాత కొన్ని సోవియట్ ఫిల్ములు ప్రదర్శింపబడ్డాయి.

సి. వి. రెడ్డి హైస్కూలులో

విజయవాడ సి. వి. రెడ్డి మునిసిపల్ హైస్కూలులో ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పాఠశాలావరణలో బాలబాలికలు ఉత్సాహంతో పాల్గొన్నారు. పతాకావిష్కరణానంతరం అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత ఇప్పటివరకు సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ ఆంధ్ర భాషా సంస్కృతుల వైశిష్ట్యాన్ని ఉగ్గడించారు. ప్రపంచ తెలుగు మహాసభల ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ యస్. వి. నారాయణరావు, శ్రీ యస్. వెంకాట్రెడ్డి, శ్రీ పి. బుచ్చయ్య, శ్రీ పై. పేదయ్య, శ్రీ ఎమ్. సుబ్బారావు, శ్రీ టి. హనుమంతరావు ప్రభృతులు ఆంధ్రచరిత్ర సంస్కృతుల ప్రాశస్త్యాన్ని వివరించారు.

బాలబాలికలు ఆంధ్రమాతపై భక్తిగీతాలు పాడారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టబడినవి.

మొవ్వ సమితిలో

కృష్ణాజిల్లా మొవ్వసమితిలోని శ్రీకాకరం గ్రామంలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలను ప్రారంభించారు.

ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు సంస్కృతీ చరిత్రను కళలను, కవులను వున్న ప్రోత్సాహాన్ని వివరించారు.

ఈనెల 2వతేదీన శ్రీకాకరం, కూచిపూడి మొవ్వ, క్రోసూరు, కాజ, లంకపల్లి, పెదకళ్ళేపల్లి గ్రామాలలో జరిగిన సభల్లో మంత్రి మాట్లాడారు.

సభలకు శాసనసభ్యులు శ్రీ కె. సోమేశ్వరరావు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు మల్లిఖార్జునరావు, కె. కె. పెరుమాళ్ళు, ఎ. సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

ఈ గ్రామాలలో వర్షాభావ సందర్భంగా 37 మంది హరిజనులు 146 ఇళ్ళస్థలాల పట్టాలు, రు. 50 చొప్పున డబ్బులు మంత్రి పంచిపెట్టారు.

డి.ఇ.ఓ. శ్రీ డి. సి. వెంకటసుబ్బన్న, ఆర్.డి.ఓ. శ్రీ పై. భద్రరావు డి.సి. ఆర్.ఓ. శ్రీ జె.పి. ఆర్. అవధాని, టి.పి. ఆర్.ఓ. శ్రీ ఆర్థర్ పాల్, డివిజన్ పంచాయితీ అధికారి శ్రీ జహీరుద్దీన్, తహశీల్దారు శ్రీ ఎ. జగన్నాథశాస్త్రి ఇతర అధికార, అనధికారులు మంత్రితో వున్నారు.

వి. డి. వో. శ్రీ వి. వి. కృష్ణారావు స్వాగతం పలికారు.

గంపలగూడెంలో

కృష్ణాజిల్లా గంపలగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణ వేడుకలు ఇక్కడ ఘనంగా జరిగినవి. గ్రామ పంచాయతీ కార్యాలయంవద్ద సర్పంచ్ శ్రీ గొల్లబురి రాఘవయ్య జాతీయజెండా ఎగురవేశారు. తూర్పు హరిజనవాడలో కమ్యూనిటీ రేడియో కేంద్రంవద్ద మెంబరు శ్రీ కోటనరసింహం జాతీయజెండా యెగురవేశారు. పడమర హరిజనవాడలో కమ్యూనిటీ రేడియో కేంద్రంవద్ద మెంబరు శ్రీ మాగంటి గోవయ్య జాతీయజెండా ఎగురవేశారు.

కైకలూరు తాలూకాలో

కైకలూరు తాలూకాలో ఆంధ్ర రాష్ట్ర అవతరణోత్సవాలు అత్యంత కన్నుల పండుగగా జరిగాయి.

స్థానిక తాలూకాకీసువద్ద జరిగిన సభలో డిప్యూటీ తహశీల్దారు శ్రీ కె. వెంకటరత్నం పతాకాన్ని ఎగురవేశారు.

కైకలూరు సమితి ఆఫీసువద్ద బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎ. వి. యస్. యస్. యస్. యస్. మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిఫ్ మెజిస్ట్రేటు శ్రీ వి. సత్యనారాయణమూర్తి, డిప్యూటీ తహశీల్దారు శ్రీ కె. పాపారావు, తాలూకా పి. ఆర్. ఐ. శ్రీ యస్. సత్యనిధిలో మాట్లాడారు. తదుపరి బాలబాలికలతో ఊరేగింపు జరిగింది.

సాయంత్రం తాలూకాకీసులో సమాచార శాఖవారిచే పిల్మ్ ప్రదర్శనలు ఏర్పాటు చేసారు.

మండవల్లిలో పంచాయతీ సమితి స్థానిక పంచాయితీ ఆఫీసుల వద్ద జరిగిన సభలో మండవల్లి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ బొన్నన జోగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండవల్లి సమితి బి.డి.ఓ శ్రీ యస్. సిహెచ్. వెంకన్న అధ్యక్షత వహించారు. స్థానిక సమితి ప్రాథమిక పాఠశాలలు హెడ్మాస్టరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, శ్రీయుతులు యస్. నరసింహమూర్తి, యస్. సిహెచ్. వెంకన్న (మండవల్లి సమితి బి.డి.ఓ) శ్రీ నల్లా సత్యనారాయణ (యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు) పి. దేవదానం (స్కూల్ డిప్యూటీ ఇన్స్పెక్టర్) రాష్ట్ర అభివృద్ధి పథకాలను వివరించారు.

కేతవల్లిలో జరిగిన సమావేశంలో కాజ సర్పంచ్ చిత్తరంజన్‌దాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాత్రి తాలూకా సమాచారశాఖ ఆధ్వర్యంలో "అల్లూరి సీతారామరాజు" బుర్రకథ చివ్వుహ ప్రధాని 20 అంశాల కార్యక్రమము ప్రచారము చేసారు. పంచాయతీ విస్తరణ అధికారులు కె. పిచ్చయ్య, బి. వి. మిత్రతు మూర్ మరియు పి. డి. లాన్సన్ పంచన సమర్పణ చేశారు.

గుడివాడలో

గత 20 సంవత్సరాలలో సాధించినదాని కంటే గత రెండు సంవత్సరాలలో సాధించిన ప్రగతి గణనీయమైనదని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఇక్కడ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ అవతరణ 29 వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఎం.ఎల్.ఏ. శ్రీ కటారి సత్యనారాయణరావు ప్రసంగిస్తూ ఉత్సవాల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రభుత్వం అమలుపరిచే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం వుండాలన్నారు.

పట్టణ కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు శ్రీ యం. ఎ. ఎస్. బ్రహ్మానందం మాట్లాడుతూ ఛావస్సమైక్యతను వివరించారు.

శ్రీయుతులు పల్లభనేని రామబ్రహ్మం, సీతామహాలక్ష్మమ్మ; టి. యస్. పాంబ జస్వం; కోగంటి రాజ బాపయ్య; ఘంటా కృష్ణమూర్తి; జి. యస్. ఆర్. అంజనేయులు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత శ్రీ కటారి సత్యనారాయణరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

స్థానిక మహిళామండలి వారు ఈ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 'కాంటీన్'ను శ్రీ కటారి ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. డి. ఓ. శ్రీ వి. యస్. శంకరనారాయణ పంచన సమర్పణచేస్తూ, 19 వ తేదీ వరకు జరిపే కార్యక్రమాలను వివరించారు.

పబ్లంబనియంత్రణ పారిశ్రామిక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

మధ్యాహ్నం ఎ. యస్. పి. శ్రీరామచంద్ర వారి యానస్ ఆటల పోటీల కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ కమీషనరు శ్రీ ఎ. యస్. రాజశేఖరన్ స్వాగతం చెప్పారు.

తహశీల్దారు శ్రీ యస్. వెంకటేశన్ ఏర్పాట్లను ప్రత్యేక శ్రద్ధతో చేశారు.

రాజమండ్రిలో

రాజమండ్రి పురపాలక సంఘం ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు సబ్‌కలెక్టర్ శ్రీ ఆర్. వి. ఆనర్‌వార్ ఆధ్వర్యాన పెరిగింపశంలో ప్రారంభమైనాయి.

సాయంత్రం ఆ ప్రాంగణంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చల్లా అప్పారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సబ్ కలెక్టర్ శ్రీ ఆనర్‌వాల్ సభను ప్రారంభిస్తూ ఆంధ్రుల బాధ్యతల్ని కొనియాడారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులు శ్రీమతి కాళీభట్ల రమణమ్మను నూతన పట్టణంలో మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎ. సుబ్బారావు సత్కరించారు.

శ్రీయుతులు పేదూరి సత్యనారాయణ, బాలరాజ మహర్షి ప్రభృతులు మాట్లాడారు.

టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ శ్రీ జి. బసవేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

అనంతరం శ్రీ పాదజిల్ మోహన్‌మిత్ర బృందం వారిచే లలిత సంగీత కచేరి జరిగింది.

ఉదయం మునిసిపాలిటీ ఆధ్వర్యాన పురవీధులంపుగా పట్టి ఆంధ్రకేసరి ప్రకాశం, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలదండలు వేసి నుబ్రహ్మణ్యమైదానంలో శ్రీ వి. సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీ చల్లా అప్పారావు శ్రీ ముదిగంటి సత్యనారాయణ మాట్లాడారు.

ప్రభుత్వ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ ఉత్సవాలు ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్. ఆర్. శర్మ అధ్యక్షతను జరిగాయి.

శ్రీ శ్రీదాస్య అప్పలాచార్యులు, శ్రీ ఎ. వి. కోటిరెడ్డి, డా॥ రత్నబాబూ, యం. హనుమంతరావు, గాదేపల్లి కుప్పుస్వేశ్వరరావు, విద్యార్థులు శ్రీ తిరుమలశెట్టూర్, శ్రీ చిట్టిబాబు మాట్లాడారు.

అనంతరం లలిత సంగీత కచేరి జరిగింది.

భీమవరంలో

భీమవరంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంలో యువజన సమాఖ్య జండాలు ఎగురవేశారు.

తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యస్. వి. రాఘవులు జండాను ప్రతిష్ఠించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దోడపాటి వెంకటరెడ్డి నాయుడు సహాయ కార్యదర్శి శ్రీ వీరవల్లి సత్యనారాయణ ఆంధ్రుల పోరాట చరిత్ర గూర్చి 20 సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టుపార్టీ సాగించిన పోరాట చరిత్రలు గూర్చి వివరించారు. అనంతరం తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ సోము లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి శ్రీ వి, కోటేశ్వరరావు మాట్లాడినారు. వీరవాసరంలో యువజన సమాఖ్య పాలకోడేరు, చెన్నరంగనిపాలెంలోను యువజన సమాఖ్య జండాలు ప్రతిష్ఠించారు.

పాలకోడేరులో శ్రీకొత్తపల్లి సూర్యరాజు (దత్తుడు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తణుకులో ప్రజా ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, అక్టోబరు విప్లవ దినోత్సవాలను పురస్కరించుకొని, తణుకులో తాలూకా కమ్యూనిస్టు సమితి, యువజన, విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యాన ఈనెల 1న 4 వేల మందితో గొప్ప ప్రజా ప్రదర్శన జరిగింది.

ప్రదర్శన అగ్రభాగాన బ్యాండు మేళం తర్వాత మహిళా సమాఖ్య, అనంతరం యువజన, విద్యార్థి సమాఖ్యలు, వ్యవసాయ కార్మిక సంఘం, యితర కార్మిక సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు నడిచారు.

ప్రదర్శనలో పెరవలి రోలింగ్ మిల్ కార్మికులు ట్రాక్టరు పైన పూరి గుడిసెలు నిర్మించి, ఇళ్ళస్థలాలు పట్టా లివ్వాలనే నినాదాలతో రూపకల్పన చేసిన ప్రదర్శన, బుర్రకథ దళం, పంచాయితీ కార్మికులచే 'బుర్రీ కొడవలి' నృత్యం, ప్రజల నెంతో ఆకట్టుకున్నాయి. ఒంటెద్దు బళ్ళు, రిక్షాలు, సైకిళ్ళు అరుణ పతాకాలు అలంకరించుకొని ప్రదర్శనలో పాల్గొన్నాయి.

ఈశ్వర విలాస్ సెంటర్‌లో అరుణ తోరణాలు అలంకరణలమధ్య రాకెటు ఆకారంలో తయారు చేయబడిన కమ్యూనిస్టు పార్టీ, యువజన సమాఖ్య పతాకాలను ఎగుర చేశారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పుట్టాల వెంకటస్వామి, సిహెచ్. చంద్రప్రతాపు, డా॥ సింపర కేసగిరిరావు, ఛార్లోక పాత్రుడు, సాసరి సూర్యారావు, ప్రభాకరం, యువజన, విద్యార్థి నాయకులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

సాయంత్రం 6 గంటలకు పరిషత్ హైస్కూలులో శ్రీ పుట్టాల వెంకటస్వామి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగింది.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాంసరిసింహారావు ఆంధ్రప్రదేశ్ అవతరణ పూర్వాపరాలను, అభివృద్ధి నిరోధక, విచ్ఛిన్నకర శక్తులు సాగించిన కుట్రలను సమర్థ చేయడంలో విద్యార్థి యువజన సమాఖ్యలు ప్రదర్శించిన చొరవను, జాతీయ పద్యాభ్యాసం కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, నిరుద్యోగ సమస్య నివారణకోసం సాగిస్తున్న కార్యక్రమాన్ని వివరించి, అభ్యుదయ కాముక శక్తులు, వ్యక్తులంతా ఏకం కావాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కోంక్రు సుబ్బారావు ఇరవై అంశముల కార్యక్రమం మౌలిక స్వరూపాన్ని, దాని అమలుకై ప్రజానీకాన్ని సమీకరించడము యువజన, విద్యార్థి సమాఖ్యలు చొరవ, పాత్రలను వివరించారు.

సందర్భంగా యీనెల 1 న కనిగిరి పంచాయతి సమితి కార్యాలయంవద్ద మాజీ సమితి ప్రెసిడెంటు శ్రీ గొళ్ళ తిరుపతి నాయుడు తాలూకా ఆఫీసువద్ద తహశీల్దార్ శ్రీ పి. మునిరత్నం జాతీయ పతాకావిష్కరణ చేశారు. తదుపరి కనిగిరి తాలూకా కార్యాలయమునుండి పంచాయతి ఆఫీసువద్దకు బయలుదేరిన బ్రహ్మాండమైన ఊరేగింపులో సుమారు 3,000 మంది విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, అధికారులు, అనధికారులు, పురజనులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభకు శాసనసభ్యులు శ్రీ సూరాపాపిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పాపిరెడ్డి అధ్యక్షోపన్యాసంలో తెలుగు జాతి అంతా ఏకత్రాటిపై నిలబడి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల చిరకాలవాంఛ అయిన విశాలాంధ్ర అనేక పోరాటాలు, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిందని వివరించారు.

అలాంటి రాష్ట్ర విచ్ఛిత్తికై జరిగిన వేర్పాటు ఉద్యమాలకు తట్టుకొని నిలబడిన తెలుగుజాతి రాష్ట్ర దేశ సమగ్రతకు సమైక్యంగా కృషి చేయాలన్నారు.

తర్వాత శ్రీయుతులు సర్నా వెంకయ్య నాయుడు, గోళ్ళ తిరుపతి నాయుడు, కె. వెంకటరెడ్డి, ఎం. త్రివిక్రమరావు, జి. వి. ఎస్. శాస్త్రి, పి. లక్ష్మయ్య, బి. సి. పుల్లయ్య, గురుబ్రహ్మం తదితరులు మాట్లాడారు.

బి. డి. ఓ. శ్రీ ఎం. రామచంద్రరావు వందన సమర్పణచేశారు.

లక్ష్మణేశ్వరంలో

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం

[మిగతా 3వ పేజీలో]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము-ఇరిగేషన్ సర్కిల్. గుంటూరు.

టెండరు నోటీసు

NO. SE/DB/D6/10/76.77/2244M Dt 30/10/76.

1. ఈ క్రింద సూచించిన పనికి అంచనాలు ఫారములలో సీల్డు టెండర్లు రిజిస్టర్డు సివిల్ కంట్రాక్టర్ల నుండి పేరొందిన పరములు నుండి దిగువ సంతకందారుచే 16-11-76 సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 4-00 గంటలకు గుంటూరు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	టెండరు డాక్యుమెంటు వెల	బిడ్డు సెక్యూరిటీ	టెండరు డాక్యుమెంట్లకొరకు దరఖాస్తు చివరి తేదీ	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు దాఖలు చేయవలసిన తేదీ మరియు సమయము
1.	ప్రకాశంజిల్లా కనిగిరి తాలూకా, కంభంవారి పల్లి దగ్గరవున్న వెదుళ్ళ వాగుమీద తటాకము నిర్మించుట.	III క్లాసు మరియు అ పైన	1510/-	1010/-	6 నెలలు	52-16

2. టెండరు డాక్యుమెంట్లకొరకు దరఖాస్తులు ఈ కార్యాలయములో ది. 8-11-76 వరకు ఆఫీసు పనిచేయు సమయములలో ఉదయము 10-30 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు తీసుకొనబడును. సదరు తేదీ తర్వాత చేరు దరఖాస్తులు అంగీకరింపబడవు. దరఖాస్తు దారులు సదరు దరఖాస్తునకు నాడు రిజిస్టరు కంట్రాక్టరు అయిన విషయము తెలుసుకొను నకలు జతపరచవలెను. లేదా టెండరు షెడ్యూలు తీసుకొను లోపల ఇవ్వవలెను. లేని ఎడల టెండరు షెడ్యూల్సు ఇవ్వబడవు. సరి అయిన తలనాటేకుండా ఇచ్చు దరఖాస్తులు అంగీకరింపబడవు.

3. టెండరు షెడ్యూల్సు సూపరింటెండింగు ఇంజనీరు గుంటూరువారి కార్యాలయము నందు 10-10-76 నుండి 12-11-76 వరకు ఆఫీసు పని చేయు దినములలో ఉదయము 10-30 నుండి సాయంత్రము 5 గంటల వరకు అమ్మబడును.

4. టెండరు షెడ్యూలు ఖరీదు 882 క్యాష్ రిమిటెన్సు పి. డబ్ల్యు. డి. రిమిటెన్స్ III అండర్ రిమిటెన్స్ ఆఫ్ క్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజను ఒంగోలు వారి పేర సబ్ ట్రెజరీలో చెల్లించి పదరు తలనాను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను దరఖాస్తునకు జతపరచవలెను. టెండరు షెడ్యూలు స్వయముగా గాని అధికారము పొందిన ఏజంట్ల ద్వారాగాని పొంద వచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు.

5. ఎట్టి కారణము తెలుపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లనైనను ఏ దశయందైన విరాకరించుటకు గుంటూరు ఇరిగేషన్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారికి సంపూర్ణాధికారము కలదు.

6. ఇతర వివరములకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నందు ఆఫీసు దినములలో తెలుసుకొనవచ్చును.

(సం) ఎ. కె. రాజు

సూపరింటెండింగు ఇంజనీరు,

ఇరిగేషన్ సర్కిలు, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల విద్యుత్ శాఖ, ఇరిగేషన్ సర్కిల్,

నెల్లూరు - 3

ఓపెన్ టెండరు నోటీసు నెం. క్యాంపు నెం. 1

తేది. 5-10-1976 కు

సవరణ

Name of Work : The Work consists of providing positive cut.off for the earth and rock fill dam across river Pennar at Somasila. The cut off shall be.

i) either grouted cut.off with 5 rows of bore holes grouted with suitable grouting material spaced at 2 metres staggered length.wise and 2 metres across.

OR

ii) a) two diaphragm walls 600 m. m. thick with plastic concrete (clay, cement sodium, silicate, aggregate etc.,) spaced at a distance of 2 metres and to be keyed into the bed rock,

b) Grouting in between space of 2 metres of diaphragms if found necessary.

పై పనికి నిలుపుదల చేయబడ్డ ఈ క్రింది పదములు సవరించబడినవి.

1.	టెండరు తేది	22-11-1976 సాయంత్రము 3 గంటలవరకు
2.	నమూనాలు తీసుకొనుటకు అమ్మే తేది	15-11-1976 సాయంత్రము 5 గంటలవరకు
3.	టెండరు షెడ్యూల్సు అభ్యమగు కాలము	15-11-1976 నుండి 18-11-1976 వరకు కార్యాలయము పనిచేయు వేళలో

(సం.) కె. వి. రామమోహన్

సూపరింటెండింగ్ ఇంజనీరు,

బి అండ్ పి. డి.,

నెల్లూరు సర్కిలు, నెల్లూరు-3.

DIPR 1783/76.



విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సమితి తరపున ప్రచురణ కర్త : టి. [illegible], ఎడిటర్. స. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004, R. No. 1138/57